


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ఆత్మగౌరవ నినాదంతో పుట్టి, తెలుగు ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుజాతికి శుభాకాంక్షలు. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం అవ్వాలని కోరుకుంటున్నాను. జై తెలుగుదేశం. జోహార్ ఎన్టీఆర్.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# సంక్షేమం.. అభివృద్ధి... సంపద సృష్టి.. పేదరిక నిర్మూలన

**- టిడిపి లక్ష్యాన్ని వివరించిన చంద్రబాబు -**

పేదలకు సంపద పంపిణీ

2047 నాటికి తెలుగుజాతి గ్లోబల్ లీడర్

వసుధైక కుటుంబంగా తెలుగుజాతి

కలిసి నడుద్దాం. కలిసి అభివృద్ధి సాధిద్దాం

కలసికట్టుగా ముందుకు సాగితే

విజయం తథ్యం

తెలంగాణాలోనూ టిడిపికి పూర్వవైభవం

పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో

చంద్రబాబు ఉత్తేజపూరిత ప్రసంగం



సమాజంలో పేదరికం నిర్మూలన జరిగేవరకూ నేను విశ్రమించను. సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. అభివృద్ధి చేస్తాం. సంపద సృష్టిస్తాం. ఆ సంపదను పేదలకు అందిస్తాం. ఇదే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. నా సంకల్పం. అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ లో బుధవారం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ స్థాపన, అధికారంలో వున్నప్పుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి చంద్రబాబు వివరించారు. 2047 నాటికి తెలుగుజాతి గ్లోబల్ లీడర్ కావాలి. తెలుగుజాతి ఒకటే కుటుంబంగా ముందుకు సాగాలి. కులం, మతం, ప్రాంతం అనే అంశాలకు అతీతంగా ఆయా

V, VIలో



## యువగళం పాదయాత్రలో జేసీ దివాకరరెడ్డి

మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర రెడ్డి బుధవారం యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘ పాదయాత్ర జరుపుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను సత్కరించి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. పార్టీ పరిస్థితి పై వారిరువురూ కొద్దిసేపు చర్చించుకున్నారు. అనంతరం లోకేష్ తో పాటు ప్రభాకర రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు.

# చైతన్యరథం ... నిత్య స్ఫూర్తి కెరటం







చైతన్యరథం.... తెలుగుజాతి చరిత్ర గతిని మార్చిన మహనీయుని పాదస్పర్శతో పునీతమైన పవిత్ర రథం. ఊరూ, వాడా, పల్లె, పేట, పట్టణం, పురం అన్నీ కలియదిరిగి తెలుగుజాతికి మేలుకొలుపు పాడిందే ఈ చైతన్యరథం. కుల, మత, లింగ, వయో బేధాలు లేకుండా ప్రతి ఒక్కరిలోనూ చైతన్య స్ఫూర్తిని రగుల్కొల్పింది చైతన్యరథం. తరాలు మారుతున్నా తరగని స్ఫూర్తి కెరటం ఈ చైతన్యరథం. తెలుగుజాతి ఆత్మగౌరవం పుట్టిన హైదరాబాద్ నగర నడిబొడ్డున జరుగుతున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సగర్వంగా తిలకిస్తున్నది ఈ చైతన్యరథం. రామన్న పురుడు పోసిన టిడిపిని చంద్రన్న పెంచి పోషిస్తున్న తీరు, దానిని మరింత ఉన్నతికి చేర్చి భవిష్యత్ కు భరోసా కల్పించేందుకు లోకేష్ పడుతున్న శ్రమను చూసి లోలోన ముసిముసి నవ్వులు నవ్వుకుంటుందీ చైతన్యరథం. నాలుగు దశాబ్దాల

16లో




వచ్చే శ్రీరామనవమికి రాజధాని గ్యారెంటీ, పక్కా!

# చేనేతపై జీఎస్టీ రద్దుకు కృషి చేస్తాం

**అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్న నారా లోకేష్**



టిడిపి అధికారంలోకి రా చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. అవసరమైన పక్షంలో ఆ మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం పెనుకొండ నియోజకవర్గం సోమందేవపల్లి లో చేనేత, మరమగ్గాల కార్మికులు లోకేష్‌ను కలిసి, వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే చేనేత రంగాన్ని ఆదుకుంటుందని

16లో

చైతన్యరథం

# తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



# యువగళం పాదయాత్రలో ఉరకేస్తున్న ఉత్సాహం!

**దారిపొడవునా జననీరాజనం...**
**మంగళహారతులు**
**కార్యకర్తల నడుమ ఆవిర్భావ వేడుకల్లో యువనేత లోకేష్**
**సీనియర్ నేతలకు, కార్యకర్తలకు సత్కారం**
**యువనేతకు సంఘీభావం తెలిపిన జెసి ప్రభాకర్ రెడ్డి, సునీత, కాల్వ**



పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో యువగళం పాదయాత్ర పార్టీ అభిమానులు, కార్యకర్తల కేరింతల నడుమ ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. యువగళం పాదయాత్ర 54వరోజు సోమందేపల్లి మండలం నల్లగొండ్రాయనిపల్లి క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల నివాళులర్పించిన యువనేత, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ నేతలు, కార్యకర్తలను ఈ సందర్భంగా సత్కరించి వారి ఆశీర్వచనం తీసుకున్నారు. తర్వాత పాదయాత్ర ప్రారంభించిన యువనేతకు దారిపొడవున జనం నీరాజనాలు పలికారు. సోమందేపల్లి ఎస్సీ కాలనీ



వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై యువనేతకు వినతిపత్రం సమర్పించారు. ఎన్టీఆర్ సర్కిల్ లో చేనేత, మరమగ్గాల కార్మికులను యువనేత కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడి ఇంటిలోకి వెళ్లి మగ్గాన్ని పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సాదకబాధలు విన్నారు. సోమందేపల్లిలో నారా లోకేష్‌కి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. మహిళలు పెద్దఎత్తున యువనేతకు ఎదురేగి హారతులు పట్టారు. లోకేష్ ని కలిసి తమ బాధలు చెప్పుకోవడానికి భారీగా జనం రోడ్లపైకి వచ్చారు. తనని కలవడానికి వచ్చిన యువత, మహిళలు, వృద్ధులు చెప్పిన సమస్యలను యువనేత ఓపిగ్గా విన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగి బ్రతకడం కష్టంగా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. పన్నుల భారం విపరీతంగా పెంచేశారు. ఆఖరికి చెత్త పన్ను



కూడా కట్టాలి అంటూ వేధిస్తున్నారని మహిళలు వాపోయారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తానని హామీ ఇచ్చారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెనుకొండ ఎస్ కన్వెన్షన్ సెంటర్ లో వ్యాపారులు, కురుబలు, బోయలతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. యువనేతను టిడిపి సీనియర్ నేతలు జెసి ప్రభాకర్ రెడ్డి, పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, గంటి హరీష్ కలిసి సంఘీభావం తెలిపారు. పెనుకొండలో యువనేతను చూసేందుకు రోడ్లవెంట పెద్దఎత్తున జనం బారులు తీరారు. భవనాలపై నిలబడి యువనేతకు చేతులు ఊపుతూ సంఘీభావం తెలిపారు.

**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

**ఇళ్లు ఇప్పించాలి: సూర్యనారాయణ, సోమందేపల్లి**
మా గ్రామంలో ప్రతి ఇంట్లో రెండు నుండి మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో ఇంటి పట్టాలు ఇచ్చారు. కానీ ఇళ్లు మంజూరు చేయలేదు. ఒకే ఇంట్లో మూడు కుటుంబాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాం. అధికారులకు ఎన్ని సార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎవరూ పట్టించుకోవడం లేదు. టీడీపీ వచ్చాక అయినా మాకు ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలి.

**తాగునీటి సదుపాయం కల్పించాలి: వీరేంద్ర, సోమందేపల్లి**
సోమందేపల్లి మండలం దళిత కాలనీల్లో తాగునీటి సౌకర్యం లేదు. అక్కడ సుమారు 20వేల మంది జనాభా ఉన్నారు. దళిత కాలనీలో టీడీపీ పాలనలో నీటిశుద్ధికేంద్రం ఉండేది. ఇప్పుడు అది ఉపయోగంలో లేదు. మేమంతా మంచినీరు కొనుక్కునున తాగుతున్నాం. ఒక



బిందెడు నీళ్లు రూ.15 పెట్టి కొంటున్నాం. ఎమ్మెల్యే స్థానిక నాయకులకు ఎన్నిసార్లు మా కష్టాలు చెప్పినా మా సమస్యలపై స్పందించడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మాకు తాగునీటి పంపిణీ సౌకర్యం కల్పించాలి.

**కమ్యూనిటీ భవనం నిర్మించాలి: రామాంజనేయులు, సోమందేపల్లి:** సోమందేపల్లి మండల దళితులకు వివిధ కార్యక్రమాలు చేసుకునేందుకు కమ్యూనిటీ భవనం లేదు. అద్దె భవనాలపై ఆధారపడాల్సివస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేకు ఈ సమస్యపై ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చాం. కనీసం మా వైపు చూడలేదు. మండల కేంద్రంలో దళితులకు



వ్యాపారాలు చేసుకునేందుకు ఓ కాంప్లెక్స్ నిర్మించాలని ఎప్పటి నుండో నాయకులను కోరుతున్నాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కమ్యూనిటీ భవనం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి వాటికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనం అని పేరు పెట్టాలని కోరుతున్నాం.

**టిడిపి ఆవిర్భావంతోనే బిసిలకు రాజకీయ స్వాతంత్ర్యం!**



**కురుబ, బోయ కార్పొరేషన్లకు రూ.300 కోట్లు ఖర్చుచేశాం**
**వైసిపి అధికారంలోకి వచ్చాక బిసిలపై 26వేల తప్పుడుకేసులు**
**కురుబ, బోయలతో యువనేత లోకేష్ ముఖాముఖి**

పెనుకొండ: బీసీలకు నిజమైన ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వాతంత్ర్యం వచ్చింది 1983లోనేనని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. పెనుకొండ ఎస్-గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో బోయ,కురుబ సామాజికవర్గంతో యువనేత నారా లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో బీసీలకు 20శాతం



ఎన్టీఆర్ ఇచ్చారు. దాన్ని 34శాతం చేసింది చంద్రబాబు. ఎమ్మెల్యే, ఎంపీ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, మంత్రి పదవులు బీసీలకు అత్యధికంగా ఇచ్చిన ఘనత టీడీపీది.బీసీ సాధికార సమితులతో బీసీ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం. టీడీపీ పాలనలో కురుబ, బోయ కార్పొరేషన్ కు సంవత్సరానికి రూ.300కోట్లు చొప్పున కేటాయించి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారు. వైసీపీ ప్రభుత్వం బోయ కార్పొరేషన్ కు నిధులు ఇవ్వకుండా ద్రోహం చేసింది. వాల్మీకీలకు కార్పొరేషన్ పెట్టి, నిధులు కేటాయించి, ఖర్చు

III లో

# యువగళం పాదయాత్రలో ఉరకేస్తున్న ఉత్సాహం!



(II తరువాయి)

చేసింది చంద్రబాబు. మేం అధికారంలోకి వచ్చాక గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగిస్తాం.

**గతంలో ఎన్నడూ లేనివిధంగా బిసిలపై తప్పుడు కేసులు**

గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీలపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోంది. ఇప్పటి వరకు 26వేల అక్రమ కేసులు పెట్టారు. బీసీలను రక్షించేందుకు బీసీ అట్రాసిటీ చట్టం తెస్తాం. మానిటరింగ్ కమిటీలు జిల్లా స్థాయిల్లో నియమిస్తాం. పటిష్టంగా చట్టాన్ని అమలు చేస్తాం.



కార్పొరేషన్ చైర్మన్ కు కనీసం కుర్చీకూడా ఇచ్చిన దాఖలాలు లేవు. టీడీపీ పాలనలో మేం వివిధ సామాజికవర్గాలకు ఎంత ఖర్చుపెట్టామో, వైసీపీ ఎంత ఖర్చుపెట్టిందో బహిరంగ చర్చకు రావాలని పాదయాత్ర ప్రారంభం నుండి సవాల్ విసురుతూనే ఉన్నా. ఎవరూ అంగీకరించి ముందుకు రావడం లేదు. రానున్న కాలంలో చట్టసభల్లో బోయ, కురుబలకు రాజకీయంగా పెద్దపీట వేస్తాం. బోయలను ఎస్టీల్లో చేర్చేందుకు 2017లో



అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. కేంద్రం ఇటీవల 15కులాలను ఎస్టీ జాబితాలో చేర్చింది. కానీ ఏపీ ప్రభుత్వం కనీసం మన రాష్ట్రంలోని కొన్ని కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నోరెత్తలేదు. ఎస్టీల ప్రయోజనాలు దెబ్బతినకుండా వాల్మీకీ, బోయల్ని ఎస్టీ జాబితాలో చేయడంపై అధ్యయనం చేస్తాం. కొంత మంది కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు. టీడీపీ ఒక నిర్ణయం తీసుకుంటే అది ఎట్టిపరిస్థితుల్లో మారదని గుర్తుపెట్టుకోండి.

**కురుబ కార్పొరేషన్ కు రూ.300 కోట్లు ఇచ్చాం!**

కురుబల సంక్షేమానికి గత ప్రభుత్వం ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది. కురుబ ఫెడరేషన్ ను



2017లో ఏర్పాటు చేసి మొదటి సంవత్సరమే రూ.300కోట్లు ఖర్చు చేశాం. కురుబ కమ్యూనిటీ భవనాలు కట్టేందుకు ఉమ్మడి అనంతపురంజిల్లాకు రూ.10కోట్లు కేటాయించాం. భవనాలు 90శాతం పూర్తిచేశాం. వైసీపీ అధికారంలోకి వచ్చాక మిగిలిన 10శాతాన్ని పూర్తిచేయకుండా వదిలేశారు. కురుబలకు గొర్రెల యూనిట్లు ఇచ్చి ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాం. ఉమ్మడి అనంతపురంజిల్లాలో గొర్రెలు కొనేందుకు



రూ.25కోట్లు ఖర్చుపెట్టాం. రూ.4లక్షల లోన్లలో 50శాతం సబ్సిడీలు ఇచ్చాం. కురుబ కార్పొరేషన్ కు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తాం. వీరప్పగారి దేవాలయం నిర్మాణం. అందులో అర్చకుల నియామకానికి ప్రభుత్వ నిధులు కేటాయిస్తాం.





**కురుబ, బోయలతో ముఖాముఖిలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

**రమణ:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో బోయ,కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి.

**రాజా:** వాల్మీకీ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి.

**గిరి:** కురుబలు బీసీ-బీ కేటగిరీలో ఉంది. రిజర్వేషన్ పరంగా పోటీ ఎక్కువగా ఉంది. బీసీ-బీ నుండి వేరే కేటగిరీలోకి మార్చాలి.



**అంజనేయులు:** వాల్మీకీ బోయల్ని కేవలం 4జిల్లాల వారినే ఎస్టీ జాబితాలో చేరుస్తూ ఇటీవల అసెంబ్లీలో తీర్మానం చేశారు. రాష్ట్రమంతా చేర్చేలా చర్యలు తీసుకోండి.

**నాగేంద్ర:** మేం కురుబ సామాజికవర్గం. అమరావతి



రాజధానిలో మాకులదైవం కనకదాసు దేవాలయం నిర్మించాలి. మాకు గొర్రెల యూనిట్లు ఇవ్వాలి. వీరప్పగారి దేవాలయాలు నిర్మించాలి.

**రామప్ప:** వాల్మీకీ, బోయల్లో చదువుకున్న యువతకు రాజకీయ పదవులు కేటాయించాలి.

**రమేష్:** హిందూపురం పార్లమెంటు నియోజకవర్గంలో వాల్మీకీలకు సీటు ఇవ్వాలి. వాల్మీకీలపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను మీరు అధికారంలోకి వచ్చాక రద్దు వేయాలి.







చైతన్యరథం

# ఎస్సీ కార్పొరేషన్ బలోపేతం చేస్తాం

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేసి నిధులు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి ఎస్సీ కాలనీ వాసులు లోకేష్ ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ వారికి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. ఎస్సీలకు చెందాల్సిన రూ. 28 వేల కోట్ల నిధులను ఇతర పథకాలకు మళ్లించారని ధ్వజమెత్తారు. పేదలకు సెంటు పట్టా పేరుతో 7 వేల కోట్లకు పైగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటినీ పరిష్కరించి, ఇళ్ళు లేనివారికి గృహాలు మంజూరు చేస్తామని వెల్లడించారు.

# 'పట్టు' రైతు పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

- నారా లోకేష్ హామీ



టిడిపి హయాంలో పట్టురైతులకు అమలు పరచిన పథకాలు అన్నింటినీ అధికారంలోకి రాగానే కొనసాగిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం శ్రీసత్య సాయిజిల్లా పట్టు రైతులు లోకేష్ ను కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే రైతాంగాన్ని అన్నివిధాల ఆదుకుంటామని చెప్పారు. వైసీపీ హయాంలో అన్నీ రకాల రైతులు నష్టాలలో కూరుకుపోయారని అన్నారు. పట్టు రైతులకు రావలసిన సబ్సిడీ డబ్బులను ఇప్పిస్తామని చెప్పారు. టిడిపి హయాంలో పట్టురైతులకు బై ఓల్టేన్ పట్టుగూడులకు కిలోకు రూ.50 సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. రైతులకు పనిముట్లు, షెడ్ లు, మొక్కలు అన్నీ రాయితీపై అందజేసినట్లు వివరించారు. జగన్ కు వ్యవసాయంపై ఏమాత్రం అవగాహన లేదని విమర్శించారు.







# పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుకు చర్యలు

- నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే పెట్రోలు, డీజిల్ పై పన్నులు తగ్గిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం పెనుకొండ లో వ్యాపారస్తులతో లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే వ్యాపారులపై ఏ విధమైన వేధింపులు లేకుండా చూస్తామని చెప్పారు. ఇసుకను సైతం తక్కువ ధరకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక, సిమెంట్ ధరలు ఆకాశాన్నంటడంతో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిన్నదని చెప్పారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్ ఏపి బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారన్నారు. చెత్తపన్ను, బోర్డు పన్ను, బాత్ రూం పన్ను అంటూ రకరకాల పన్నులతో జగన్ వ్యాపారులను వేధిస్తున్నాడని ఆరోపించారు. చివరకు గంజాయి పెట్టీ అక్రమ కేసుతో అరెస్ట్ చేసే స్థితికి దిగజారారని విమర్శించారు. ఆస్తిపన్ను అడ్డగోలుగా పెంచటం వల్ల వ్యాపారులపై పెనుభారం పడిందన్నారు. కరోనా తర్వాత ఇస్తామన్న రీ స్టార్ట్ ప్యాకేజీ సైతం ఇంతవరకు ఇవ్వలేదని చెప్పారు. జే ట్యాక్స్ చెల్లించ లేక ఎంతోమంది వ్యాపారాలు మూసివేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క కియా పరిశ్రమ వల్లనే అనంతపురం జిల్లాలో తలసరి ఆదాయం రూ.30 వేలు పెరిగిందన్నారు. ప్రభుత్వ పెద్దల వేధింపులు భరించలేక అనుబంధ పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని చెప్పారు. అనుబంధ పరిశ్రమలు కొనసాగి వుంటే మరో లక్షమందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవి అని చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే వ్యాపారులపై వేధింపులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

# బ్రాహ్మణ సంక్షేమ పథకాలు పునరుద్ధరిస్తాం

- నారా లోకేష్ హామీ



టిడిపి హయాంలో బ్రాహ్మణుల సంక్షేమానికి నిర్దేశించిన పథకాలు అన్నింటినీ అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. పేద బ్రాహ్మణులకు ఇళ్ళ స్థలాలు కేటాయించటం తో పాటు పక్కా గృహాలు నిర్మిస్తామని ఆయన తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం పెనుకొండ నియోజకవర్గం నల్ల గొండ్రాయనపల్లి వద్ద రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ప్రతినిధులు లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించారు.

వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ బ్రాహ్మణ సమాజంలో పేదరికాన్ని గుర్తించి టిడిపి హయాంలో 2014 లో దేశంలోనే తొలిసారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రూ.300 కోట్లు మూలాధనాన్ని కేటాయించినట్లు చెప్పారు. పేద బ్రాహ్మణ విద్యార్థుల కోసం భారతీ పథకం, గాయత్రీ విద్యా ప్రశస్తి పథకం, వశిష్ట విద్యా పథకం, ద్రోణాచార్య పథకం వంటివి అమలుచేసి పోటీ పరీక్షలకు శిక్షణ సైతం ఇప్పించినట్లు వివరించారు.

చాణక్య పథకం ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. గరుడ పథకం ద్వారా పేద బ్రాహ్మణులు మరణించినప్పుడు, అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు చెప్పారు. కనీస మానవత్వం కూడా లేని జగన్ ఆ పథకాన్ని సైతం రద్దు చేశారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణుల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉన్నదన్నారు. చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# సంక్షేమం.. అభివృద్ధి... సంపద సృష్టి.. పేదరిక నిర్మూలన

(మొదటిపేజి తరువాయి)

వర్గాలకు చేయూతను ఇవ్వాలి. ఇదే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగుజాతి వున్నతవరకు తెలుగుదేశం వుంటుంది. ఎన్టీఆర్ వుంటారు అని చెప్పారు. తెలుగుజాతి ఎక్కడ వున్నా కలిసి నడుద్దాం. కలిసి అభివృద్ధి సాధిద్దాం.అని పిలుపునిచ్చారు. మంచి సంకల్పంతో ఒకరికి ఒకరు అండగా వుంటే విజయం సాధ్యమన్నారు. తెలంగాణాలోనూ టిడిపికి పూర్వవైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు వివిధ దేశాలు, రాష్ట్రాలు నుంచి హాజరైన తెలుగుదేశం పార్టీ ప్రతినిధులను ఉద్దేశించి పార్టీ అధినేత చంద్రబాబు చేసిన ప్రసంగం యధాతధంగా ..



■ 41 ఏళ్ల క్రితం రాష్ట్ర చరిత్రను తిరగరాసిన రోజు ఈ రోజు

■ తెలుగు జాతి రుణం తీర్చుకోవాలి అని ఎన్టీఆర్ టీడీపీ పెట్టారు.

■ పార్టీ ఆవిర్భావం పై ప్రకటన చేయాలనే ప్రతి పాదన ఆరోజు లేదు...అయితే ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జనసందోహంలో అప్పటికప్పుడే పార్టీ ప్రకటించారు.

■ తెలుగు జాతి కోసం పార్టీ పెడుతున్నా...దాని పేరే తెలుగు దేశం అని ఎన్టీఆర్ అన్నారు.

■ తెలుగు దేశం పుట్టింది తెలుగు జాతి ఆత్మగౌరవం నుంచే

■ తెలుగు జాతిని ఉద్ధరించడానికే ప్రతి నిర్ణయం తీసుకున్న నేత ఎన్టీఆర్

■ ఎన్టీఆర్ ను మీ సిద్ధాంతం ఏంటి అన్నారు... .హ్యూమనిజమే నా సిద్ధాంతం అని ఎన్టీఆర్ అన్నారు.

■ పసుపు రంగును పార్టీ రంగుగా మార్చారు. పసుపు ఎక్కడ ఉంటే అక్కడ శుభం ఉంటుంది

■ నాగలి, చక్రం, పూరిల్లు చిహ్నంగా ఎన్టీఆర్ పార్టీ చిహ్నం రూపొందించారు.

■ తెలుగు జాతి చరిత్ర...తెలుగు దేశం ఆవిర్భావానికి ముందు...ఆవిర్భావం తరువాత అని చూడాల్సి ఉంది.

■ ఒకప్పుడు ప్రభుత్వం అంటే పెత్తందారీ వ్యవహారం, దళారీ వ్యవస్థ. ఎన్టీఆర్ వచ్చాక వీటన్నింటినీ మార్చారు.

■ భారత దేశంలో సంక్షేమ కార్యక్రమానికి నాంది పలికిన పార్టీ తెలుగు దేశం పార్టీ.

■ నేను సవాల్ చేసి చెపుతున్నా...ఆహార భద్రత కోసం నాడే రూ.2 కిలోబియ్యం ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్

■ ఇప్పుడు దేశంలో ఆహార భద్రత పథకాలు అమలు చేస్తున్నారు.

■ సంస్కరణలకు మారు పేరు ఎన్టీఆర్. మాండలిక విధానం తీసుకువచ్చి...అధికార వికేంద్రాకరణ చేసిన నాయకుడు ఎన్టీఆర్

■ తెలంగాణ ప్రాంతంలో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసిన వారు ఎన్టీఆర్

■ చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి అని డాక్టర్లు, ఇంజనీర్, లాయర్, పట్టభద్రులను రాజకీయాల్లోకి తెచ్చిన నాయకడు ఎన్టీఆర్

■ పేదల జీవితాలుమారాలి అంటే చదువు చాలా ముఖ్యం అని...దేశంలో మొట్టమొదటి సారి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టిన నాయకుడు ఎన్టీఆర్

■ మట్టిలో మాణిక్యాలు మన పిల్లలు..వారికి విద్య అందాలని వినూత్న కార్యక్రమాలు చేశారు.

■ ఒకప్పుడు ఆడపిల్లలను చదవించేవారు కాదు...అయితే ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా యూనివర్సిటీ తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్

■ మహిళలకు ఆస్థి హక్కు ఇచ్చింది ఎన్టీఆర్.

■ వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రధాన్యం ఇచ్చారు....వారికి స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. నేను వచ్చిన తరువాత వాటిని 34 శాతం చేశాను.

■ బడుగు బలహీన వర్గాలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా పైకి తెచ్చిన పార్టీ తెలుగు దేశం

■ ఈ సంవత్సరానికి ఒక ప్రత్యేకత ఉంది. మే 28 యుగపురుషుడు పుట్టి 100 ఏళ్లు అవుతుంది.

■ ఈ సందర్భంగా తెలుగు జాతికి ఆత్మగౌరవం తెచ్చిన వ్యక్తి శతజయంతిని ఘనంగా నిర్వహించాలి

■ శతజయంతి సందర్భంగా రామన్న రెండు నెలల్లో 100 చోట్ల శతజయంతి ఉత్సవాలు జరగాలి.

■ వచ్చే మహానాడు రాజమండ్రిలో పెడుతున్నాం. అప్పటికి 100 చోట్ల శతజయంతి కార్యక్రమాలు చేయాలి

■ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పార్లమెంట్ లలో శతజయంతి కార్యక్రమాలు చేస్తాం.

■ తెలుగు జాతి గర్వపడేలా అన్న శతజయంతి ఉత్సవాలు

■ ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 100 వెండి నాణెం విడుదలకు కేంద్రం నిర్ణయించింది. ఈ సందర్భంగా మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

■ తెలుగు దేశం పార్టీకి ఎప్పుడూ స్పష్టమైన విజన్ ఉంది.

■ 90లలో ఆర్థిక సంస్కరణలు, ఇంటర్ నెట్ విప్లవం వచ్చాయి. దీనిపై ఆలోచన చేసి నాడు విజన్ 2020 తయారు చేశాం

■ 20 ఇంజనీరింగ్ కాలేజ్ లు ఉంటే 200 ఇంజనీరింగ్ కాలేజ్ లు పెంచాం

■ నాడు నేను విజన్ గురించి చెపితే చాలా మంది నమ్మలేదు.

■ నాడు నా మాట విని చదువుకున్న వారు నేడు కోటీశ్వరులు అయ్యారు. ప్రపంచంలో మేటి అయ్యారు.

■ నాడు విద్యుత్, ఎయిర్ పోర్ట్ లు, టెలికమ్యూనికేషన్ లలో సంస్కరణలు చేశాం.

■ ఒక్క హైటెక్ సిటీ నాడు ప్రారంభించాం. ఇప్పుడు ఆ ప్రాంతం ఎలా ఉందో చూడండి.

■ 25 ఏళ్లకు ముందు హైదరాబాద్ ఎలా ఉంది...నేడు నెలా ఉంది.

■ ఒక్క ఐటీ రంగమే కాదు....డ్వాక్రా సంఘాలను ప్రోత్సహించాం

■ ఆడవాళ్లు ఒకరిపై ఆధారపడే అవకాశం లేకుండా డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాం

■ నాడు ఆర్టీసీ కండక్టర్లుగా మహిళలను తీసుకువచ్చి వారి సామర్థ్యం నిరూపించాం

■ ఆర్థిక సంస్కరణల ద్వారా దేశానికి దశా దిశా మార్చిన వ్యక్తి పివి నరసింహారావు.

■ నాడు పివి చేసిన సంస్కరణల కు అనుగుణంగా నేను సంస్కరణలు తెచ్చాను.

■ నేను విజన్ అంటే దాన్ని 420 అన్నారు..ఆ 420 అన్నవాళ్లు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారు

■ నాడు ఫోన్ లగురించి మాట్లాడితే హేళన చేశారు...ఇప్పుడు ఆ సెల్ ఫోన్ అనేక పనులకు సాధనం అయ్యింది.

■ నేను సెల్ ఫోన్ లు కనిపెట్టలేదు. నేను నాడు ఇచ్చిన నివేదకను ఆధారంగా చేసుకుని టెలికమ్యూనికేషన్ సెక్టార్ లో వాజ్ పేయి మార్పులు చేశారు.

■ నాటి నా ప్రతిపాదనలను వాజ్ పేయి అమలు చేయడం వల్లనే సెల్ ఫోన్ లు చేరువ అయ్యాయి.

■ దేశంలో మొదటి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ శంషాబాద్. దాన్ని తెచ్చింది మనమే. ఓపెన్ స్కైపాలసీ తీసుకువచ్చింది మనమే

■ పవర్ సెక్టార్ లో మొదటి ప్రైవేటు పవర్ ప్లాంట్ మన రాష్ట్రంలో వచ్చింది

■ గోల్డెన్ క్వార్డిలేటరల్ రహదారులు రావడానికి కూడా టీడీపీ కారణం

■ ప్రతిపక్షంలో ఉన్నా....అధికారంలో ఉన్నా నిరంతరం పనిచేసిన పార్టీ తెలుగు దేశం పార్టీ.

■ కలలు కనండి..వాటిని నిజం చేసుకోవడానికి కష్టపడండి అని యువతను ప్రోత్సహించాను

■ రాష్ట్రంలో ప్రతి చోటా స్కూళ్లు, కాలేజ్ లు పెట్టి విద్యను అందించాం. ఏపిని మానవ వనరుల కేంద్రంగా మార్చాం.

■ మన అభివృద్ధి నమూనాగా హైదరాబాద్ నిలిచింది.

■ ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించింది ఎన్టీఆర్

■ ప్రపంచంలో అత్యంత సంపన్నులుగా జ్యూయిష్ జాతి ఉంది. వారిని తెలుగు జాతి అధిగమించాలి అని నేను కోరుకుంటున్నా

■ 2047కు భారత దేశం అగ్రస్థానంలో ఉండాలి. అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలి అని ప్రధానిని కోరాను.

■ ప్రపంచం లో తెలుగు జాతి అగ్రస్థానంలో ఉండాలి అనేది నా కోరిక.

■ విభజన సమయంలో రెండు రాష్ట్రాలకూ న్యాయం చేయాలి అని కోరిన ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ

■ రెండూ రెండు కళ్లు అని తెలుగు జాతి గురించి ఆలోచించిన పార్టీ తెలుగు దేశం

■ నాడు నేను కట్టిన హైటెక్ సిటీని తరువాత వచ్చిన రాజశేఖర్ రెడ్డి కూల్చేసి ఉంటే నేడు హైదరాబాద్ అభివృద్ధి జరిగేదా.

VIశ






చైతన్యరథం

# సంక్షేమం.. అభివృద్ధి... సంపద సృష్టి.. పేదరిక నిర్మూలన







■ నేను తెచ్చిన రింగ్ రోడ్, జీనోం వ్యాలీ లను నిలిపివేసి ఉంటే కోవిడ్ కు వ్యాక్సిన్ ఇచ్చే పరిస్థితి ఉండేదా?

■ నా తరువాత అభివృద్ధి కొనసాగించిన ప్రతి ఒక్క ముఖ్యమంత్రిని అభినందిస్తున్నా

■ ఎయిర్ పోర్టు, రింగ్ రోడ్ నేనే తెచ్చాను అని మీరు గుర్తుపెట్టుకోకపోవచ్చు....కానీ నాకు ఎప్పుడూ ఆ తృప్తి ఉంటుంది.

■ నాకు ఓట్లు పడకపోవచ్చు.....నేను ఓట్లకోసం పని చేయ్యలేదు. తెలుగు జాతి కోసం పనిచేశాను

■ ఇంజనీరింగ్ కాలేజీలు రావడానికి చంకలో ఫైళ్లు పెట్టుకుని ఢిల్లీలో తిరిగా.

■ మంచి ఐటీ కంపెనీలు రావాలి అని బిల్ గేట్స్ వంటి వారిని కలిసి మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ తీసుకువచ్చాను.

■ దేని కోసం మైక్రోసాఫ్ట్ తెచ్చాను...ఆ కంపెనీ ఊరికే రాలేదు. ఇతనికి ఇవ్వకపోతే లాభం లేదని బిల్ గేట్స్ తన కంపెనీ ఇక్కడ పెట్టాడు

■ ఐఎస్బి సంస్థ హైదరాబాద్ రావడానికి...స్వయంగా వారికి మర్యాదలు చేసి పట్టుపట్టి సాధించాను.

■ ఈ రోజు ఎపిలో పరిస్థితి దారుణంగా ఉంది. జగన్ ను సైకో అనాలా....విధ్వంసకారుడు అనాలా

■ తెలుగు జాతి గర్వపడేలా అమరావతి ప్రారంభించాను. నాకోసం హైటెక్ సిటీ తెచ్చానా...నా కోసం అమరావతి కట్టానా

■ రైతులు రాజధాని కోసం 33 వేల ఎకరాలు ఇస్తే....దాన్ని నాశనం చేశారు.

■ నాడు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ దగ్గర భూములు కొనుక్కోండి అని చెప్పాను. ప్రజలు లబ్ది పొందారు.

■ ఎపిలో నాలుగేళ్లుగా రాష్ట్రానికి రాజధాని లేదు. ఎపిలో రాజధాని అంటే మూడు ముక్కలాటగా మారింది.

■ రాజధాని లేని రాష్ట్రం చేసినందుకు ప్రతి తెలుగు వాడూ బాధపడాలి

■ 7 ఏళ్ల క్రితం ఇదే రోజున పట్టిసీమను జాతికి అంకితం చేశాను.

■ దేశంలో తొలి సారి పట్టిసీమ ద్వారా నదుల అనుసంధానం చేశాం.

■ ఆ పట్టిసీమ ప్రాజెక్టు వల్ల రైతులకు సాగునీరు అందింది. తద్వారా రాయలసీమ రైతులకూ నీరు అందింది.

■ గోదావరి, కృష్ణా నదుల నీటిని సద్వినియోగం చేసుకుంటే రెండు రాష్ట్రాలు సస్యశామలం అవుతాయి.

■ ఎపిలో విభజన కంటే...జగన్ సైకో వల్ల ఎక్కవ నష్టం జరిగింది

■ ఎపిలో ఇప్పుడు గన్ కల్చర్...గంజాయి కల్చర్.

■ మొన్నటి వరకు గొడ్డళ్లు...ఇప్పుడు ఎపిలో గన్ కల్చర్ వచ్చింది

■ అయితే ఇప్పుడు ఏపిలో ప్రజల నుంచి తిరుగుబాటు ప్రారంభం అయ్యింది. అందుకే పట్టభద్రుల ఎన్నికల్లో వైసీపీకి బుద్దిచెప్పారు.

■ వచ్చే ఎన్నికల్లో కూడా ఈ తిరుగుబాటు కనిపిస్తుంది.టీడీపీ అధికారంలోకి వస్తుంది.

■ తెలుగు దేశం పార్టీకి తెలంగాణలో పూర్వవైభవం రావాలి. ఇక్కడ తెలుగు దేశం పార్టీ చారిత్రక అవసరం.

■ ఎపిలో పునర్ నిర్మాణం జరగాలి.

■ నేడు తెలుగు జాతి ప్రజలు గ్లోబల్ సిటిజన్స్ గా ఉన్నారు.

■ 2047 నాటికి తెలుగు జాతి ప్రపంచంలో అగ్రగామి జాతిగా ఉండాలి

■ నేడు 12 శాతం జనాభాకు రోజుకు రూ.150 మాత్రమే ఆదాయం

■ 22 శాతం జనాభాకు రోజుకు ఆదాయం రూ.350 మాత్రమే

■ 1 శాతం ప్రజలు దగ్గరే 63 శాతం సంపద ఉంది.

■ పేద వాడికి అండగా ఉంటా....పేదరిక నిర్మూలన చేసేవరకు విశ్రమించను. ఇదే నా సంకల్పం.

■ మేధావులు, డబ్బులు ఉన్నవారు, సంపద ఉన్నవారు నిరుపేదలకు అండగా ఉండాలి

■ టీడీపీ వచ్చిన తరువాత సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయి...వాటితో పాటు అభివృద్ధి కూడా చేస్తాం. సంపద సృష్టించి పేదలకు ఆ సంపద అందిస్తాం.

■ సంక్షేమంతో పాటు అభివృద్ధి ప్లస్ అనేది ఆలోచన. అంటే ఏం చేస్తే పేదల ఆదాయం పెరుగుతుందో అది చేస్తా

■ నాడు జన్మభూమి అనే స్లోగన్ ఇస్తే అంతా తరలి వచ్చారు. అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారు.

■ 10 కోట్ల జనాభా కలిగిన తెలుగు జాతి. ఆ పేద కుటుంబాలను ఆదుకోవాలి. ఆర్థిక అసమానలతను మార్చేలా ప్రతి ఒక్కరు పని చేయాలి. ఇందుకు నేడు నాంది కావాలి

■ ప్రతి ఇంటికి విజన్ ఇస్తాం...ప్రజలకు ఏడాదికి ఏం చేస్తాం...5 ఏళ్లకు ఏం చేస్తాం...10 ఏళ్లకు ఏం చేస్తాం అనేది చెపుతాం

■ పేదలను ఆదుకున్నప్పుడే ధనికులకు కూడా తృప్తి వస్తుంది.

■ పేదల జీవితాల్లో మార్పులు తెచ్చి చూపిస్తాం

■ సంపద సృష్టించడమే కాదు...ఆ సంపద పేదలకు చేరేలా చేస్తాం

■ మేథావులు, ప్రజలు రాజకీయాల గురించి ఆలోచించాలి. రాజకీయాలు నాకెందుకు అని ప్రజలు అనుకోకూడదు.

■ ప్రజల జీవితాలను మార్చేది రాజకీయం, ప్రభుత్వ పాలసీలు. ప్రజలు రాజకీయం మాకెందుకు అనుకోకుండా మంచి వారిని రాజకీయాల్లో ప్రోత్సహించాలి

■ దేశంలో పెద్ద నోట్లను రద్దు చేసి..అంతా డిజిటల్ గామార్చాలి.

■ ప్రజలు తెలుగుదేశాన్ని ప్రోత్సహించాలి. నేరుగానో.సోషల్ మీడియా ద్వారానో టీడీపీకి సహకరించాలి. వీటితో పాటు తెలుగు దేశం పార్టీకి విరాళాలు ఇచ్చి ప్రోత్సహించాలి అని కోరుతున్నా

■ ప్రతి ఒక్కరు రూ.5 వేలు ఇస్తే టీడీపీ శాశ్వత సభ్యత్వం ఇస్తాం

■ ప్రజలతో పార్టీ నడపాలి అనేది నా సంకల్పం...అందుకే విరాళాలు కోరుతున్నా

■ మన పార్టీ వల్ల ఫలితాలు పొందిన వారు టీడీపీకి ఆర్థికంగా మద్దతు ఇవ్వాలి.

■ ఇంటింటికీ తెలుగు దేశం తెలంగాణలో బాగా జరుగుతుంది.

■ రానున్న రోజుల్లో తెలంగాణ లో టీడీపీకి పూర్వవైభవం ఖాయం

■ తెలుగు జాతికి మూడు అంశాలు. 2047కు తెలుగు జాతి గ్లోబల్ లీడర్ కావాలి. తెలుగు జాతి ఒకటే కుటుంబంగా ముందుకు సాగాలి. కులం, మతం,ప్రాంతం అనే అంశాలకు అతీతంగా ఆయా వర్గాలకు చేయూతను ఇవ్వాలి.

■ తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగు దేశం ఉంటుంది. ఎన్టీఆర్ ఉంటారు.

■ తెలుగు జాతి ఎక్కడ ఉన్నా కలిసి నడుద్దాం...కలిసి అభివృద్ధి సాదిద్దాం. మంచి సంకల్పంతో ఒకరికి ఒకరు అండగా ఉంటే విజయం సాధిస్తాం.

■ ఎన్నిఇబ్బందులు, కష్టాలు వచ్చినా తెలుగు దేశం జెండా మోసే నా టీడీపీ కుటుంబ సభ్యులకు శిరసు వంచి నమస్కారాలు తెలుపుతున్నా.

# బీసీల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం

- నారా లోకేష్ వెల్లడి

**చట్టం అమలుకు జిల్లాస్థాయిలో మానిటరింగ్ కమిటీలు**
**సాధికార సమితులతో బీసీ సంక్షేమానికి పెద్దపీట**
**బోయలకు ఎస్టీ హెూదాపై 2017లోనే అసెంబ్లి తీర్మానం**
**బీసీ సంక్షేమం వ్యయం పై బహిరంగ చర్చకు సిద్ధం**
**బోయ, కురుబ సామాజికవర్గీయులతో లోకేష్ ముఖాముఖి**









బీసీలకు రక్షణ కల్పించేందుకు బీసీ అట్రాసిటీ చట్టం తీసుకువస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. జిల్లా స్థాయిలో మానిటరింగ్ కమిటీలు నియమించి చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం పెనుకొండ లో బోయ, కురుబా సామాజిక వర్గీయులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సామాజిక వర్గీయులు అడిగిన ప్రశ్నలకు లోకేష్ సమాధానాలు ఇచ్చారు. 1983 తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతోనే బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పారు. స్థానిక సంస్థలలో బీసీలకు ఎన్టీఆర్ 20 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తే చంద్రబాబు దానిని 34 శాతం కు పెంచారన్నారు. ఎంఎల్ఏ, ఎంపీ, రాజ్యసభ, ఎమ్మెల్సీ, మంత్రి పదవులు బీసీలకు అత్యధికంగా కేటాయించింది టీడీపియేనని చెప్పారు. బీసీ సాధికార సమితులతో బీసీ సంక్షేమానికి పెద్ద పెట్ట వేస్తున్నట్టు తెలిపారు. టీడీపి హయాంలో బోయ కార్పొరేషన్ కు ఏడాదికి రూ. 300 కోట్లు వంతున కేటాయించి ఖర్చు చేసినట్టు చెప్పారు. బోయలను ఎస్టీలలో చేర్చేందుకు 2017లోనే అసెంబ్లి లో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రం ఇటీవలే 15 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చిందని, కానీ ఏపి ప్రభుత్వం కనీసం రాష్ట్రంలోని కొన్ని కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నోరెత్తలేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం బోయ కార్పొరేషన్ కు నిధులు ఇవ్వకుండా ద్రోహం చేసిందని విమర్శించారు. కార్పొరేషన్ ఛైర్మన్ లకు కనీసం కుర్చీలేకుండా చేసిందని చెప్పారు. బీసీ సంక్షేమానికి ఎవరెంత ఖర్చు చేసింది బహిరంగ చర్చకు రమ్మని సవాల్ చేస్తే ఒక్కరూ ముందుకు రావటం లేదన్నారు. కురుబలకు గొర్రెల యూనిట్ లు ఇచ్చి ఆర్థికంగా అముందుకు తీసుకెళ్లామని చెప్పారు. రూ.4 లక్షల లోన్ లో 50 శాతం సబ్సిడీ ఇచ్చినట్టు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైసీపీ ప్రభుత్వం బీసీలపై అక్రమ కేసులు పెడుతోందన్నారు. ఇప్పటివరకు 26వేల అక్రమ్ కేసులు పెట్టారని ఆరోపించారు. సమావేశంలో బోయ, కురుబ సామాజిక వర్గాలతో లోకేష్ జరిపిన ముఖాముఖి సంభాషణ ఈ విధంగా వుంది.

రమణ: మా జిల్లాలో బోయ,కురుబలకు రాజకీయ భద్రత కల్పించాలి.
లోకేష్: రానున్న కాలంలో చట్టసభల్లో బోయ, కురుబలకు రాజకీయంగా పెద్దపీట వేస్తాం.

రాజు: వాల్మీకీ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి.
లోకేష్: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించే అంశంపై టీడీపీ కేంద్రంతో మాట్లాడింది. అధికారంలోకి వచ్చాక ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటాం.


గిరి: కురుబలు బీసీ-బీ కేటగిరీలో ఉంది. రిజర్వేషన్ పరంగా పోటీ ఎక్కువగా ఉంది. బీసీ-బీ నుండి వేరే కేటగిరీలోకి మార్చాలి.
లోకేష్: ఈ విషయాన్ని బీసీ కమిషన్ పరిశీలిస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. కురుబలకు అవకాశాలు తగ్గుతున్నాయంటే దానికి కారణం జగన్ రెడ్డి. కురుబలు ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలిచ్చే స్థాయి గురించి ఆలోచించాలి.

బాలకృష్ణ: మేం వాల్మీకీ సామాజికవర్గం. మీరు అధికారంలోకి వచ్చాక మాకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తారు?
లోకేష్: వాల్మీకీలకు కార్పొరేషన్ పెట్టి, నిధులు కేటాయించి, ఖర్చు చేసింది చంద్రబాబు. మేం అధికారంలోకి వచ్చాక గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగిస్తాం. జగన్ రెడ్డి పాలనలో వాల్మీకీలు తీవ్రంగా మోసపోయారు.
నాగేంద్ర: మేం కురుబ సామాజికవర్గం. అమరావతి రాజధానిలో మాకులదైవం కనకదాసు దేవాలయం నిర్మించాలి. మాకు గొర్రెల యూనిట్లు ఇవ్వాలి. వీరప్పగారి దేవాలయాలు నిర్మించాలి.
లోకేష్: కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తాం. గతంలోనే నేను హామీ ఇచ్చి ఉన్నాను. వీరప్పగారి దేవాలయం నిర్మాణం, అందులో అర్చకుల నియామకానికి ప్రభుత్వ నిధులు కేటాయిస్తాం.

రామప్ప: వాల్మీకీ, బోయల్లో చదువుకున్న యువతకు రాజకీయ పదవులు కేటాయించాలి.
లోకేష్: పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యం ఇస్తాం. సీనియర్, జూనియర్ అనే బేధాలు నేను చూడను. రాజకీయంగా పైకి రావాలనుకునే వారు క్షేత్రస్థాయిలో కష్టపడాలి.

ఆంజనేయులు: వాల్మీకీ బోయల్ని కేవలం 4జిల్లాల వారినే ఎస్టీ జాబితాలో చేరుస్తారా? రాష్ట్రమంతా చేస్తారా?
లోకేష్: ఎస్టీల ప్రయోజనాలు దెబ్బతినకుండా వాల్మీకీ, బోయల్ని ఎస్టీ జాబితాలో చేరుస్తాం. కొంత మంది కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు. టీడీపీ ఒక నిర్ణయం తీసుకుంటే అది ఎట్టిపరిస్థితుల్లో మారదని గుర్తుపెట్టుకోండి.

రమేష్: హిందూపురం పార్లమెంటు నియోజకవర్గంలో వాల్మీకీలకు సీటు ఇవ్వాలి. వాల్మీకీలపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను మీరు అధికారంలోకి వచ్చాక రద్దు చేయాలి.
లోకేష్: వైసీపీ పెట్టే అక్రమ కేసుల విషయంలో నేను కూడా బాధితుడినే. అక్రమ కేసులపై పోరాడుతున్న వారిపైనా వైసీపీ ప్రభుత్వం కేసులు పెడుతోంది. చదువుకున్నవారిపై కుట్రపూరితంగా కేసులు పెడుతోంది. చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ కేసులు పెట్టిన అధికారులపై జ్యుడీషియల్ విచారణ వేసి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా ప్రోత్సహిస్తాం.



## శ్రీరామనవమి శుభాకాంక్షలు

శ్రీ సీతారాముల చల్లని దీవెనలతో ప్రజలందరూ పాడిపంటలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి పాలించిన వారే నిజమైన పాలకులని శ్రీరాముడు లోకానికి చాటిచెప్పారు. ధర్మం, సేవ అనే గుణాలతో కూడిన శ్రీరాముని బాట అనుసరనీయం. మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయం. ప్రజలందరికీ శ్రీరాముడిని చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీరామనవమి శుభాకాంక్షలు.



హైదరాబాద్ లో జరిగిన టీడీపి ఆవిర్భావ దినోత్సవం వేడుకల వేదికపై మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు



41వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ నందు తెలుగుదేశం పార్టీ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ సమాధి వద్ద పుష్పగుచ్చం ఉంచి ఎన్టీఆర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పలువురు టిడిపి సీనియర్ నాయకులు.

## ఎన్టీఆర్ స్ఫూర్తిని కొనసాగిస్తాం



తెలుగు తెరపై మకుటం లేని మహారాజుగా వెలుగొందిన ఎన్టీఆర్.... తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో 1982 మార్చి 29న పార్టీని స్థాపించి... తొమ్మిది నెలల్లోనే 1983 జనవరి 9 అధికారంలోకి తీసుకొచ్చి సంచలనం సృష్టించారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ బహిరంగ సభలో పాల్గొన్న మదనపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ దొమ్మలపాటి రమేష్ గారు మరియు మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు

# రాజమహేంద్రవరంలో టిడిపి ఆవిర్భావ వేడుకలు

సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తమ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నిత్యం ప్రజా సంక్షేమం కోసమే పాటుపడుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులు నేతలు అన్నారు. పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ నియోజవర్గ పార్టీ కార్యాలయం వద్ద బీసీ సాధికార సమితి శెట్టిబలిజ



విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదిరెడ్డి అప్పారావు పార్టీ జెండాను ఎగురవేసి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తా: కందుల నారాయణ రెడ్డి



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గారు చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర నాలుగో రోజుకు చేరింది. మొదటిగా ఉదయాన్నే మూగచింతల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి కేకును కట్ చేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను దుశ్యాలువాతో సత్కరించి మాలలు వేసి ఘనంగా సన్మానించారు. అటు మార్కాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు దోర్నాల బస్టాండ్ సెంటర్లో ఉన్న అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి తెలుగుదేశం కార్యకర్తలకు పంచారు.



మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 41 వసంతాల సంబరాలు ఘనంగా నిర్వహించిన గ్రామ టీడీపీ కమిటీ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్న నందమూరి తారకరామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం జండా వందనం చేసి స్వీట్ లు పంపిణీ చేశారు.



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మదనపల్లి ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించిన మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశస్వి రాజ్, దొమ్మలపాటి చాణక్య తేజ్. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యర్రా నారాయణస్వామి మృతికి చంద్రబాబు, లోకేష్ సంతాపం



తెలుగుదేశం సీనియర్ నాయకులు, పార్లమెంట్ మాజీ సభ్యులు శ్రీ యర్రా నారాయణస్వామి మృతికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా, టిడిపి ప్రధాన కార్యదర్శిగా, పొలిట్ బ్యూర్ సభ్యులుగా, జిల్లా అధ్యక్షునిగా వివిధ హోదాల్లో పార్టీ ప్రతిష్టతకు నారాయణస్వామి అవిశ్రాంతంగా కృషి చేశారని పేర్కొన్నారు. మెట్ట ప్రాంతాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ప్రజా జీవితంలో నారాయణస్వామి చేసిన సేవలు మరవలేనివి. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



హైదరాబాద్‌లో జరిగిన టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్.



హైదరాబాద్‌లో నాంపల్లి గ్రౌండ్స్‌లో టిడిపి 41వ ఆవిర్భా వ దినోత్సవ వేడుకలో పాల్గొన్న ప్రొద్దుటూరు నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి డా. జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి



తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గంలో పలు చోట్ల స్వర్గీయ యన్.టి.ఆర్ గారి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి పార్టీ జండాను ఎగరవేయడం జరిగింది

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

విద్యావంతులు జగన్ మాయలోపడకుండా, చంద్రబాబు పక్షాన నిలిచారు. జగన్ నియంత్రత్వపోకడలే సొంతపార్టీ ఎమ్మెల్యేలు దారి తప్పడానికి కారణం. జగన్ ప్రభుత్వాన్ని మించిన అవినీతిప్రభుత్వం దేశంలోనే లేదు.

- కిమిడి కళా వెంకటరావు,మాజీ మంత్రి



## ఎన్టీఆర్ జీవితం దేశ రాజకీయాలకు స్ఫూర్తిదాయకం : మాజీ మంత్రి కోండ్రు మురళిమోహన్



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావును స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ ఎన్టీఆర్ జీవితం దేశ రాజకీయాలకు స్ఫూర్తి దాయకం అని కోండ్రు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం ఒక ప్రభంజనం అని ఆయన నోట ప్రతిధ్వనించిన ఆత్మగౌరవ నినాదం ఒక బ్రహ్మాస్త్రంగా నేను తెలుగువాడిని,నాది టిడిపి అంటూ ఎన్టీఆర్ స్థాపిం చిన పార్టీ తెలుగు వారికి  స్వర్ణ యుగపు వైభవాన్ని ఇచ్చిందని అన్నారు. దేశ రాజకీయాలలో సమూల మార్పులు తేవడమే కాకుండా ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తెచ్చింది అన్న ఎన్టీఆర్ అని కోండ్రు కొనియాడారు.ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు మూడు తరాలకు స్ఫూర్తి నిచ్చిన మంత్రాక్షరాలుగా నిలిచాయన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అంటూ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంతో ప్రారంభించి ఎన్టీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిని నింపి దేశంలో సంక్షేమ పాలన కు స్ఫూర్తిని నింపారన్నారు. ఎన్టీఆర్ తీసుకువచ్చిన మండల వ్యవస్థ, మహిళలకు ఆస్తి హక్కు వంటివి దేశంలో అనేక సామాజిక మార్పులకు,పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌కే చెల్లిందన్నారు. టెలికాం రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం పెరిగి టెలికాం సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత దేశ ప్రజల దృష్టి మొత్తం ఏపీ మీదే కేంద్రీకృతమైంద న్నారు.చంద్రబాబు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు దేశానికి నూతన మార్గ నిర్దేశనం చెయ్యటమే కాకుండా.చంద్రబాబు నోట ముందుగా వచ్చిన సంపద సృష్టి అన్న పదం రాజకీయ నేతలనేకాదు,ఆర్థికవేత్తలను,పారిశ్రామికవేత్తలను సైతం ఆకర్షించిందని కోండ్రు అన్నారు.రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర ప్రజలను కోరారు.

## కొత్తవలసలో టిడిపి పార్టీ అవతరణ వేడుకలు

శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ళ లలిత కుమారి ఆదేశాలు మేరకు కొత్తవలస మండలం. కొత్తవలస గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 41వ తెలుగుదేశం పార్టీ అవతరణ దినోత్సవము సందర్భంగా టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను)  ఆధ్వర్యంలో స్థానిక



నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

## ఆంధ్రుల ఆశాజ్యోతి అన్న ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన తెలుగుదేశంపార్టీ

భీమిలి నియోజకవర్గం ఏడవ వార్డ్ గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర్లో  ఏర్పాటు చేసిన ఆంధ్రుల ఆశాజ్యోతి తెలుగు దేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి 41 సంవత్సరంలో అడుగుపెట్టిన శుభ సందర్భంలో  జెండా ఆవిష్కరణ  పిల్ల మంగమ్మ చేతుల మీదుగా జరిగినది ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కటింగ్ ఏడవ అధ్యక్షులు పిల్ల నర్సింగ్ రావు. మంగమ్మ  కేక్ కట్ చేసి వార్డులో సీనియర్ నాయకులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో  కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, పిల్ల నర్సింగ్ రావు,



నాగోతి సూర్య ప్రకాష్ రావు కానూరి అచ్చరావ్ పోతిన సోంపాత్రుడు,
 వాసుపల్లి బండయ్య సురేష్ కుమార్ మొలవలస రాము నాగేశ్వరరావు కిషోర్ నాగోటి అప్పలరాజు  కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## రణస్థలం హెడ్‌క్వార్టర్స్‌లో టిడిపి ఆవిర్భావవేడుకలు

41వ తెలుగుదేశం పార్టీ  ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర కార్యదర్శి,. తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు, రణస్థలం హెడ్ క్వార్టర్స్ నందు 41వ తెలుగుదేశం పార్టీ  ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల నడుమ, ఘనంగా జరిగాయి. యువనాయకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పాల్గొన్నారు. స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది, తదనంతరం పార్టీ సీనియర్ నాయకులు



మరియు కార్యకర్తలను సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, వివిధ కార్యవర్గ సభ్యులు, అన్ని పంచాయతీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఆయనతో పాటు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## గొట్టిపాటి ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు గణబాబు సూచన మేరకు 90వ వార్డ్ లోని విమాన్ నగర్ నందు పార్లమెంట్ కార్యదర్శి గొట్టిపాటి సురేష్ కుమార్ వారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం 90వ వార్డ్ అధ్యక్షు లు యలమంచిలి ప్రసాద్, పార్లమెంట్ సంయుక్త కార్యదర్శి కామకుల చంద్రరావు, పార్లమెంట్ ఉపాధ్యాయులు మల్ల అప్పారావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల హెడ్ క్వాటర్స్‌లో సంబరాలు



నెల్లిమర్ల హెడ్ క్వాటర్స్‌లో 41వ వసంతాల తెలుగు దేశం పార్టీ పండగ సందర్భంగా ముందుగా టిడిపి జెండా ను  ఆవిష్కరించిన పిమ్మట ముగ్గురు సీనియర్ నాయకులను సన్మానిం చారు.ఈ సందర్బంగా కేక్ కట్ చేసుకొని అన్న ఎన్టీఆర్‌కి పూలమాలలు వేయు టం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, నెల్లిమర్ల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమాం, గేదల రాజారావు, బైరెడ్డి లీలావతి,రాజప్పన్న,లెంక అప్పలనాయుడు,అవనాపు సత్యనారాయణ, సీతారాం,కళావతి పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరులో టిడిపి ఆవిర్భావ సంబరాలు



పాడేరు నియోజకవర్గం పాడేరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ పిలుపులో భాగంగా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాడేరు స్టేట్ బ్యాంక్ ఎదురుగా  ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి జెండా విష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగుళ్ల వద్ద ఘనంగా టిడిపి సంబరాలు



పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 41 ఒకటో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రకాష్ నగర్ ఏడుగుళ్ళ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమశాసనసభ్యులు గణబాబు  కుమారుడు మౌర్య సింహ విచ్చేసి ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కటింగ్ చేశారు అనంతరం సీనియర్ కార్యకర్తలకు మౌర్య సింహ  చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమం పశ్చిమనియోజకవర్గ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో డ్రగ్స్ వాడకానికి నిరుద్యోగమే ప్రధాన కారణం. పనిలేని యువత, భవిష్యత్తుపై ఆశలు కోల్పోయి డ్రగ్స్, మద్యానికి బానిసలై చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

– వేగుళ్ళ జోగేశ్వరరావు,ఎమ్మెల్యే

## రామచంద్రాపురంలో పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు




రామచంద్రపురం నియోజక వర్గం రామచంద్ర పురం పట్టణం నందు పట్టణపార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్ అధ్వర్యం లో టీడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా జరిగింది. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత పార్టీకి విశేష సేవలు చేసిన ఐదుగురు సీనియర్ కార్యకర్తలు కొమరిన వీర్రాజు, గరికపాటి సూర్యనారాయణమూర్తి, చింతపల్లి వీరభద్రరావు, ముత్యాల బాబ్జి, అనుసూరి సత్యనారాయణ, బళ్ళ లక్ష్మి లకు శాలువాలు కప్పి సన్మానం చేసినారు. 41వ ఆవిర్భావ దినోత్సవ కేక్ ను కట్ చేసి పంచడం జరిగింది. ఈకార్యక్రమంలో నండూరి ఫణికుమార్ , కొత్తపల్లి శ్రీనుబాబు,జాస్తి విజయలక్ష్మి చక్రవర్తి, ఖండవల్లి దుర్గాదేవి, కోసనా శ్రీనివాసరావు, గుణ్ణం వినోద్ కుమార్, రిమ్మలపూడి రమేష్, ఉండవల్లి కృష్ణ చౌదరి, చింతపల్లి త్రిమూర్తులు, త్రిపురారి సుబ్రమణ్యం, రాజు, ఉడతా రాజ్ కుమార్ , శాఖ శ్రీనివాసరావు, శబరీష్, ఈదల దొరబాబు, పంపన శ్రీనువాసరావు, వంజరపు రాజేశ్వరి, గుండపనీడి నారాయణరావు, గుబ్బల రమణ, ముత్యాల బాబ్జి , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా టిడిపి వ్యవస్థాపక దినోత్సవం



తెలుగుదేశం పార్టీ 41 వ వ్యవస్థాపక దినోత్సవం కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ట్రావెలర్స్ బంగ్లా వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ పార్టీ జెండాను ఎగరవేసి పార్టీ నాయకుల, కార్యకర్తల,అభిమానుల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో 1982 మార్చి 29న స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించారని, స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి ఆనాడు కరువు కాటకాలతో అల్లాడుతున్న పేద ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు, రైతులకు హార్స్ పవర్ కి 50 రూపాయలకే విద్యుత్తు, మండల వ్యవస్థ ఏర్పాటు, ఆనాడు ప్రజలను పట్టిపీడిస్తున్న మునసబు, కరణం, పటేల్, పట్వారి వ్యవస్థ రద్దు వంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని భారత దేశంలో మరే రాష్ట్రంలో లేని సంక్షేమ పాలన ప్రజలకు అందించారు అని కిలారు సత్యనారాయణ అన్నారు. తరువాత చంద్రబాబు నాయుడు సంక్షేమానికి అభివృద్ధిని జోడించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేశారని తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయానికి మరో రూపమని మరే రాజకీయ పార్టీలోనూ ఇది లేదని అన్నారు. అనంతరం కామవరపుకోట గ్రామ కమిటీ అధ్యక్షుడు వజీర్ ఖాన్ చౌతన సెంటర్లోని టిడిపి దిమ్మ వద్ద జండా ఎగరవేశారు. కామవరపు కోట గ్రామ కమిటీ కార్యదర్శి పరస శ్రీనివాసరావు, బొబ్బిలి డాన్ దివాకర్, స్థానిక గౌడ బజార్ లోని పార్టీ దిమ్మ వద్ద టిడిపి జెండా ఎగరవేశారు. మండలంలో రావికంపాడు, రామన్నపాలెం, తాడిచర్ల, వీరిశెట్టి గూడెం, తడికలపూడి, పోలాసిగూడెం లలో ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు జెండాను ఎగరవేసి స్వర్గీయ ఎన్టీఆర్ కు నివాళులర్పించారు.

## పాతూరి రామ్‌ప్రసాద్ అధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు తాడేపల్లిగూడెం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామం మౌంజీపాడులో పలు కార్యక్రమాలు పండగ వాతావరణంలో నిర్వహించారు. తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటాన్ని చేతబూని రైతులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు అనంతరం వరిచేలో యన్టీఆర్ బొమ్మతో ప్రదర్శన నిర్వహించారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా తరువాత రెండు పంటలకు సాగునీరు ఇవ్వడంతో బాటు మెట్ట ప్రాంతములో హార్స్ పవర్ 50 రూపాయలకే విద్యుత్ అందించడం రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పడిందని వ్యవసాయ భూముల విలువలు పెరిగాయన్నారు అనంతరం గ్రామంలో గల యన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 41 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్న ప్రజలకు పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జంగారెడ్డిగూడెంలో మోటార్ సైకిల్ ర్యాలీ



జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ ఆధ్వర్యంలోలి జంగారెడ్డిగూడెం పట్టణ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి , కార్యాలయం దగ్గర నుండి మోటార్ సైకిల్ ర్యాలీగా కాకర్ల కాంప్లెక్స్ దగ్గరికి వెళ్లి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, అనంతరం కేక్ కటింగుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



తుని నియోజకవర్గంలో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోటనందురు మండలం, జగన్నాదపురం గ్రామంలో మండల టీడీపీ ప్రెసిడెంట్ గాడి రాజుబాబు ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఆవిష్కరించి కేక్ కటింగ్ చేసి వేడుకలు చేసుకున్నారు.

## రంపచోడవరంలో టిడిపి ఆవిర్భావ సంబరాలు



రంపచోడవరం నియోజకవర్గం మారేడుమిల్లి మండలం మారేడుమిల్లి గ్రామంలో టిడిపి 41వ ఆవిర్భావ సంబరాలు పెద్ద ఎత్తున ఏర్పా టు చేశారు. మారేడుమిల్లి మండల అధ్యక్షులు గురుకు శేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి పోడియం శ్రీనుబాబు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు. గురుకు శేష్ కుమార్ జెండా ఆవిష్కరణ చేయగా ఎక్స్ ఎంపీపీ పల్లాల లక్ష్మి భూపతి రెడ్డి కేక్ కటింగ్ చేశారు. సీనియర్ నాయకులకు సన్మానం చేయడం జరిగింది.



రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ నాయకులు మేడిశెట్టి రవికుమార్, సలాది రమేష్ , వెంటూరి వీరరాఘవులు చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా కార్యాలయంలో వేడుకలు



కాకినాడ జిల్లా కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు కాకినాడ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు రామదేవు సీతయ్య దొర, వాసిరెడ్డి ఏసుదాసు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం టిడిపి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతయ్య దొర, దాసు, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని అన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సావ వేడుకల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



హైదరాబాద్ నేడు అన్ని రంగాల్లో ముందు ఉందంటే చంద్రబాబు నాయుడు విజన్ కారణం. రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 72 శాతం పూర్తి చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు.

– కొల్లు రవీంద్ర , మాజీ మంత్రి

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఎన్టీఆర్ గారి విగ్రహానికి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, యలమంచిలి గౌరంగబాబులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



నరసరావుపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరి గాయి.ఈ వేడుకలకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలో జిల్లా పార్టీ కార్యాలయం, రిజిస్టర్ ఆఫీస్,అండర్ గ్రౌండ్ బ్రిడ్జి,పాత సమితి ఆఫీస్,చెక్ పోస్ట్,పల్నాడు రోడ్లోని ఎన్టీఆర్



విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసం వద్ద నుండి ర్యాలీగా మొదలై ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకొని అక్కడ అన్న ఎన్టీఆర్‌కి ఘన నివాళులు అర్పించారు.

చిలకలూరిపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం యందు పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ గారి ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ సెంటర్ యందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు షేక్ జమాల్ భాషా గారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి: దేవినేని



పేదవారికి నాడు ఇచ్చిన 30 రూపాయల పింఛను నేటికీ కొనసాగుతోంది. 3 వేలు ఇస్తానని చెప్పి ఇవ్వడం లేదు ఈనాటి పాలకులు. నాడు పేదవారి ఇంటి నిర్మాణానికి ఆరు బొంగులు, తాటాకులు ఇచ్చేవారు. పేదవారికి ఇంటి నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారు , చంద్రబాబు నాయుడు హయాంలో ఎంతోమందికి ఇళ్ళు కట్టించి ఇచ్చామని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టు ప్రారంభం చేసిన త్రాగునీరు, సాగునీటి కోసం, శివరామకృష్ణన్ లాంటి పెద్దలను కమిటీలో ఉంచి కేఎల్ రావు ఆశయాలతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. బెజవాడ బస్టాండ్, గుంటూరు బస్టాండ్ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మాణం చేశారు. పేద పిల్లలు, రైతు పిల్లలు చదువుకోవాలని మండలానికి ఒక ఇంజినీరింగ్ కాలేజీ, అవసరమైన చోట మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో హైదారాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు చంద్రబాబు నాయుడు. కరోనా వ్యాక్సిన్ చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన జీనోమ్ వ్యాలీలో తయారు చేశారు. అది చంద్రబాబు ముందుచూపని అన్నారు.

## తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక అన్న ఎన్టీఆర్

తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో అన్న నందమూరి తారకరామారావు గారి చేతుల మీదుగా పార్టీ స్థాపించబడి ఆయన ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబునాయుడు గారి సారథ్యంలో ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని బడుగుబలహీన వర్గాలకు అండగా నిలబడిన తెలుగుదేశం పార్టీ 41 వసంతాలు పూర్తి చేసుకొని 42వ వ ఏడాదిలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా నాయకులు, కార్యకర్తలు , అభిమానులకు తెదేపా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సత్తెనపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై వి ఆంజనేయులు. గురువారం ముప్పాళ్ళ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి,అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి, 41 వసంతాల కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వై వి గారు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక అన్న ఎన్టీఆర్ అలాగే సంక్షేమ పథకాల రూపకర్త తారక



రాముడు అని కొనియాడారు.దగా పడ్డ తెలుగు ప్రజలను ఢిల్లీ నడివీధిలో తలెత్తుకు తిరిగేలా పార్టీ స్థాపించి 9 నెలల్లో అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా చాటిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గంలో పలు చోట్ల స్వర్గీయ యన్.టి.ఆర్ గారి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి పార్టీ జండాను ఎగరవేయడం జరిగింది



## కేశినేని భవన్‌లో ఘనంగా టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవాడ ఎంపీ కార్యాలయం కేశినేని భవన్ నందు ఘనంగా జరిగాయి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి శ్రీ గన్నే ప్రసాద్(అన్న) పార్టీ జెండాని ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా అన్న మాట్లాడుతూ పేదవాడి ఆశలకు, ఆకాంక్షలకు పునాది పడిన రోజు, తెలుగు చలనచిత్ర సీమలో రారాజు వెలుగొందుతున్న స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ స్థాపించి, ఆరోజు వరకు ఢిల్లీ పెత్తందార్ల పాదాల క్రింద నలిగిపోతున్న తెలుగు వారి ఆత్మగౌరవం సాక్షిగా, అతి తక్కువ కాలంలో పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చారన్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/



ఎన్టీఆర్ ఆశయాలను పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకు వెళుతున్నారు. నారా లోకేష్ కూడా యువగళమై ప్రజల పక్షాన పోరాడుతున్నారు. త్వరలో చంద్రబాబు సీఎంగా చూస్తామని ప్రజల కోరిక.
- కందుల నారాయణ రెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే

## సంక్షేమం ప్రజలకు అందించిన ఆద్యుడు అన్న ఎన్టీఆర్

### కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి



కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 41 వ టిడిపి ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి కోవూరు నియోజక వర్గ ఇంచార్జి పోలం రెడ్డి దినేష్ రెడ్డి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ సంక్షేమం ప్రజలకు అందించి న ఆద్యుడు అన్న ఎన్టీఆర్ ఒక్కరే అని తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం. దళిత గిరిజన బహుజన వర్గాల సామాజిక న్యాయం కోసం.పేదల సంక్షేమం కోసం. మహిళల హక్కుల కోసం.ప్రపంచ పటంలో తెలుగోడి కీర్తి ప్రతిష్టలను చాటి చెప్పడం కోసం అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాంకేతిక అభివృద్ధి సాధించి.విద్య ఉపాధి అవకాశాలు కల్పించారు పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి మహిళా ఆర్థిక స్వాతంత్రం వచ్చేలా చేశారని తెలిపారు.సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులకు సన్మానం చేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ సంబరాలు



ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరిగిన తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఒంగోలు నియోజకవర్గ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి. ర్యాలీగా వెళ్లి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో 41 సంవత్సరాల క్రితం ఇదే రోజున అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాకుండా దేశ చరిత్రలోనే తొమ్మిది నెలల్లో ప్రజలను పార్టీని నడిపి ఒక ఉద్యమంలా అధికారంలోకి తీసుకువచిన ఘనత నందమూరి తారక రామారావుది. అదేవిధంగా ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ ఉండాలని ఒక మంచి సంకల్పంతో పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నడం జరిగినది.

## 41 వసంతాలు పూర్తి చేసుకున్న టిడిపి



వెంకటగిరి నియోజకవర్గంలో పద్మశ్రీ అన్న నందమూరి తారక రామారావు టిడిపిని స్థాపించి నేటికీ 41వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాపూరు మండలం లోని హెడ్ కోర్టర్ లో తెలుగుదేశం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. టిడిపి 41 వ అవిర్భావ దినోత్సవం బాగా అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అనుబంధ కమిటీ సభ్యులు టిడిపి కుటుంబ సభ్యులు అందరూ కలసి జెండా ఆవిష్కరణ ఎంతో ఆనందోత్సాహంగా జరుపుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ, నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ సీనియర్ నాయకులైనా, సంకల పాపయ్య , సయ్యద్ బాబు, గంగోడి రామయ్య , తమిశెట్టి రామయ్యను 'తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు' శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది.

## రాచర్లలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సం



రాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో, తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాచర్లలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మండల నాయకులు పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలను మొదటిసారిగా అందించింది ఎన్టీఆర్ ప్రభుత్వమేనని నేతలు వివరించారు. రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు ఎన్నో అవకాశాలు కల్పించాలని గుర్తు చేశారు.

## గిద్దలూరు టిడిపి కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులను పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు.

## యర్రగొండపాలెంలో టిడిపి వేడుకలు



ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలో బుధవారం టిడిపి ఆవిర్భావ దినోత్సవంను మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేసారు. టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి జెండా ఎగుర వేశారు.

## సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్టీఆర్



సూళ్లూరుపేట నియోజకవర్గంలో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో అన్న స్వర్గీయ ఎన్టీఆర్ 29-03-1982 తేదీ న తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలువైపులా వ్యాపింపచేసి నేటికీ 41 సంవత్సరాలు అయిన శుభ సందర్భముగా ఓజిలి మండలం ఓజిలి గ్రామంలోని బస్ స్టాండ్ దగ్గర తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి, ఆ మహనీయుడి ఫోటో కి నివాళులు అర్పించారు.



ప్రకాశం (జిల్లా), సంతనూతల పాడు నియోజకవర్గం, మండల టిడిపి కార్యాలయంలో పార్టీ41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి స్వర్గీయ ఎన్టీఆర్ గ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కందులపురం సెంటర్‌లో కంభం మం డల పార్టీ అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

దగా పడ్డ తెలుగు ప్రజలను ఢిల్లీ నడివీధిలో తలెత్తుకు తిరిగేలా పార్టీ స్థాపించి 9 నెలల్లో అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా చాటిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ .

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి



# 41 వసంతాల తెలుగుదేశం పార్టీ సంబరాలు



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రం వేముల నందు పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు చిట్టిబోయిన బ్రహ్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి పార్టీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి హాజరై నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఉపాధ్యక్షుడు తుగూట్ల రాఘవ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి భాస్కర్ రెడ్డి, పెర్నపాడు అంకిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వడ్డారపు ఓబయ్య, రాచకుంటపల్లె ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

**కమలాపురం మండలంలో..**



తెలుగు రాష్ట్ర ప్రజల అభ్యున్నతికై తెలుగుదేశం పార్టీ పుట్టి నేటికీ 41 వసంతాలు పూర్తి చేసుకొని 42 వ వసంతంలో అడుగు పెట్టిన సందర్భంగా కమలాపురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మన ప్రియతమ నాయకులు శ్రీ పుత్తా నరసింహారెడ్డి ఆదేశానుసారం మండల కన్వీనర్ రాఘవరెడ్డి అధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు ఎర్రబెల్లి సుబ్బారెడ్డి, బలిజ నాయకులు శీలం శెట్టి మల్లేశ్వరుడు,వాసుదేవ రెడ్డి జంపాల నరసింహారెడ్డి, 13 వ వార్డ్ కౌన్సిలర్ రఫీ, రామ మునిరెడ్డి, గండి నారాయణ, శంకర్ యాదవ్, విశ్వనాథ్, శేషారెడ్డి, మణికంఠ, శ్రీకాంత్ రాయల్,చంద్ర ఓబుల్ రెడ్డి, బోయిళ్ళ శంకర్ రెడ్డి, అజ్మతుల్ల మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నంద్యాల పట్టణంలో..**



పట్టణంలోని టిడిపి పార్టీ ఆఫీసులో వైభవంగా 41వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. పార్టీ ఆఫీసులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే విజయ దుందుభి మోగించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, ఫ్లోర్ లేడర్ మహబూబ్ వలీ, కౌన్సిలర్లు జైనాబి, శ్రీదేవి, నాగార్జున, నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, వినయ్, దస్తగిరి, కైలాష్, జైలన్, సుబ్బ రాయుడు, జేపీ.వెంకట స్వామి, బుజ్జి,గోస్పాడు మండల కన్వీనర్ చంద్ర శేఖర్ రెడ్డి, వార్డు ఇన్చార్జులు, మండల నాయకులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**తిరుపతి నియోజకవర్గంలో..**




స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు ప్రజలే దేవుళ్ళు-సమాజమే దేవాలయం అనే నినాదంతో, పేద ప్రజలకు కావలసిన గూడు,కూడు, గుడ్డ అనే భావనతో, ప్రజల కోసం,ప్రగతి కోసం స్థాపించి, పార్టీఆవిర్భావాన్నిప్రపంచ నలుమూలల చెప్పిననందమూరి తారకరామారావుగారికి జోహార్లర్పించి కొనియాడుతూ,తెలుగు వారందరు గర్వించదగ్గ పుట్టిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ 40 వసంతాలు పూర్తి చేసుకొని 41వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగాఈరోజు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ గొల్లనరసింహయాదవ్ ఆదేశాలమేరకు తిరుపతి పార్లమెంట్ కార్యాలయం లో పార్టీ జెండాను ఆవిష్కరించిన పార్లమెంట్ ప్రధానకార్యదర్శి శ్రీ వేనాటి సతీష్ రెడ్డి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ, రాష్ట్రా, అనుబంధ కమిటీ మరియు తెలుగుదేశందేశం నాయకులు పాల్గొన్నారు.

**ఉరవకొండలో..**



ఉరవకొండ పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 41వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భవించి నేటికి 41 వసంతాలు పూర్తయ్యి 42లోకి అడుగుపెట్టిన సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటంతో పార్టీ కార్యాలయం నుండి పట్టణంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జెండాను ఎగరేశారు.. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల పార్టీగా తెలుగుదేశం నిలిచిందని, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు, సంస్కరణలు తీసుకొచ్చిందని అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



తెలుగు దేశం పార్టీ41వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్ని తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ నందు టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి ఆర్కే నాయుడు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



చంద్రగిరి నియోజకవర్గం ఎర్రవారిపాలెం మండలంలో 41వ పార్టీ ఆవిర్భావ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎర్ర వారి పాలెం మండల నాయకులు కార్యకర్తలు.



తెలుగుదేశం 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కె.సతీష్ నాయుడు, పిచ్చాటూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.తిరుమలై రెడ్డి అధ్యక్షతన పిచ్చాటూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, జెండా ఆవిష్కరణ, సీనియర్ నాయకులకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం.ఎస్.ధర్మారెడ్డి, టి.ఏ.సుబ్రమణ్యం నాయుడు, సబ్బారాయులు నాయుడు, రామరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జి పులివర్తి నాని పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కమ్మకండ్రిగ పంచాయితీ గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో పంచాయితీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ,మహిళలు, యువత ,కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు

చైతన్యరథం



రాష్ట్రాల ప్రగతే ధ్యేయంగా దశాబ్దాలుగా సాగుతోంది తెలుగుదేశం ప్రయాణం. నేను తెలుగువాడినని సంతోషిస్తాను. నేను తెలుగుదేశం వాడినని గర్విస్తాను. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

https://www.telugudesam.org/








# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వాడవాడలా ర్యాలీలు నిర్వహించారు. అనాథలకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నాటి ఎన్టీఆర్ పార్టీ పెట్టిన సంఘటనలకు నేతలు గుర్తు చేసుకున్నారు. పేదల పార్టీ టిడిపి అని నేతలు ప్రసంగించారు.

### కళ్యాణదుర్గంలో...

కళ్యాణదుర్గం పట్టణంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ ముందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు సూచన మేరకు కేక్ కట్ చేసి, పతాకావిష్కరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ ముందు పతాక ఆవిష్కరణ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సేవలు, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముందు చూపు, అభివృద్ధి, సంక్షేమం కొనియాడుతూ, తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, మాజీ మునిసిపల్ చైర్మన్ గోవిందప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, క్లస్టర్ ఇంచార్జ్ లు మాదినేని మురళి, తలారి సత్యప్ప, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, క్లస్టర్ ఇంచార్జ్ భోగేష్, హనుమంతరాయుడు, బంట్రోతు మంజు, పోస్ట్ పాలన్న, బొమ్మన్న, రాజు, రోషన్, ఎరుకుల హరి, వి. లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### హిందూపురంలో...

సత్యసాయి జిల్లా హిందూపురంపట్టణంలో బుధవారం టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తారక రామారావు టిడిపి పార్టీని ఏర్పాటు చేసి తద్వారా ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.

### శ్రీకాళహస్తిలో...

శ్రీకాళహస్తి,తొట్టంబేడు మండలం, ఇలగనూరు గ్రామంలోని మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి తెలుగుదేశంపార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చలపతి నాయుడు,మండలపార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, పాల సొసైటీ మాజీ చైర్మన్ రావిళ్ళ మునిరాజు నాయుడు, రమాదేవి, తొట్టంబేడు మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**జగన్ ఢిల్లీటూర్ల పై ప్రజలకు క్విజ్ పోటీ**

**ట్విట్టర్ లో నారా లోకేష్...**

1) జగన్ ఢిల్లీ టూర్ ఇది ఎన్నోసారి?
2) ఇప్పటి వరకూ రాష్ట్రానికి ఏం సాధించారు?
3) ప్రత్యేక విమానానికి ఎన్ని కోట్లు ఖర్చు?

### గిద్దలూరులో...

ప్రకాశం జిల్లా గిద్దలూరు టీడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 41వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు టీడిపి నాయకులు తెలిపారు. ముందుగా పార్టీ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించి తర్వాత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద కుటుంబాలను ఆదుకున్న ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు మాజీ ముఖ్యమంత్రి కే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మంత్రాలయంలో...

మంత్రాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు పన్నాగ వెంకటేశప్ప స్వామి అధ్యక్షతన మంత్రాలయం నియోజక వర్గం టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తిక్కారెడ్డి టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని కొనియాడారు.

### కాకినాడలో..

కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద పద్మనాభ నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 41వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా 41వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో 4 దశాబ్దాల కిందట నందమూరి



తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించార న్నారు. పార్టీ పెట్టిన 9నెలలకే అధికారాన్ని స్థాపించి చరిత్ర సృష్టించారన్నారు. ఎన్నో పథకాలను తీసుకొచ్చి మహిళలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. పేదలకు 2 రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు రాజకీయ అవకాశాలు కల్పించారన్నారు. ఆయన వారసుడిగా వచ్చిన చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి బిల్ క్లింటన్ తో శభాష్ అనిపించుకున్నారని విభజన ఆంధ్ర ప్రదేశ్ కూడా ముఖ్యమంత్రిగా పనిచేసి అభివృద్ధి పథంలో నడిపించారన్నారు.

### గుడివాడలో...

తెలుగు దేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము అధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. తొలుత స్టేడియం వద్ద ఉన్న అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.







# సంపాదకీయం

పార్టీ పాటలు

## సుప్రీంకోర్టును విసిగిస్తున్న ఏపి సర్కార్

రాజధాని అమరావతి విషయంలో ఏపీ సర్కార్ సుప్రీంకోర్టును విసిగిస్తుంది. విచారణ జరుగుతున్న తీరు. ఆ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు చూస్తుంటే ఇందులో ఎటువంటి సందేహం లేదని చెప్పాలి. రాజధాని విషయంలో వైసీపీ సర్కార్‌కు సుప్రీంకోర్టులో మరోసారి ఆశా భంగం కలిగింది. హైకోర్టు హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. రాజధాని చట్టం చేసే అధికారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లేదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. మూడు రాజధానులపై గత ఏడాది మార్చి మూడు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు తీర్పును అమలు చేయించాలని అమరావతి పరిరక్షణ సమితితోపాటు పలువురు రైతులు వేసిన పిటీషన్లు మంగళవారం జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్న తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చాయి. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వం న్యాయవాదులపై ధర్మాసనం పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. గ్రేటర్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఒక కేసును ధర్మాసనం సుదీర్ఘంగా విచారించింది. భోజన విరామ సమయం ముగిసిన తర్వాత కూడా అదే కేసును విచారిస్తున్న క్రమంలో ఏపీ న్యాయవాదులు అమరావతి కేసును విచారించాలని పదేపదే కోరారు. ఒక కేసును విచారిస్తుంటే మధ్యలో మరో కేసును ఎలా చేపడతామంటూ జస్టిస్ జోసెఫ్ అసహనం వ్యక్తం చేశారు. నిబంధనల మేరకు కుదరదని స్పష్టం చేశారు. అలాగే తక్షణ విచారణ చేయడం సాధ్యం కాదని పిటీషన్‌పై విచారణను జులై 11కు వాయిదా వేసింది. ఈ కేసు తిరిగి వాయిదా పడడం, అంతేకాకుండా మరో నాలుగు నెలల తర్వాత కావటంతో జగన్ సర్కార్ తీవ్ర నిరాశ చెంది ఉంటుందన్న విషయంలో ఎటువంటి సందేహం లేదు. సుప్రీంకోర్టు తీర్పు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నా సర్కార్ తీవ్ర నిరాశ చెంది ఉంటుంది. విశాఖకు త్వరగా వెళ్లిపోదామని జగన్ ఆరాట పడిపోతున్నారు కానీ ఆ నాటకానికి, జగన్ అత్యుత్సాహానికి ఎప్పటికప్పుడు కోర్టులు బ్రేకులు వేస్తున్నాయి. అసలే సొంత బాబాయ్ హత్య కేసులో అవినాష్ రెడ్డి అరెస్టు తప్పదన్న వార్తలు వస్తుండడంతో జగన్ పరేషాన్ అవుతున్నారన్నది నిజం. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీ సమావేశాలను కూడా పక్కనపెట్టి హడావిడిగా ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి హోంమంత్రిని కలిసి వచ్చారు. మళ్ళీ 14 రోజుల వ్యవధిలో విశాఖలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీ-20 సదస్సుకు వెళ్ళినట్టే వెళ్లి మళ్లీ ఢిల్లీ ప్రయాణం పెట్టుకున్నారు. ఇందుకోసం ఆగమేఘాలపై ప్రధానమంత్రి, హోంమంత్రి అపాయింట్మెంట్లు తీసుకున్నారు. ఇలా చూసుకుంటే సీఎం జగన్‌ను కలవర కలవర పర్చే పరిణామాలు వరుసగా ఎదురు అవుతున్నాయని చెప్పాలి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో కంగుతిన్న జగన్‌కు వెనువెంటనే జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లోను పరాభవం ఎదురు కావడం జీర్ణించుకోలేకపోతున్నరవడంలో సందేహం లేదు. తనకు పార్టీలో ఎదురులేదని, ఎమ్మెల్యేలలో తనకు ఎదురు తిరిగే ధైర్యం ఎవరికి లేదని ఇన్నాళ్లు భ్రమ పడిన జగన్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు కళ్ళు తెరిపించాయని చెప్పాలి. ఇలా రగిలిపోతున్న జగన్ మరెన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయో చూడాలి మరి.

# తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం











చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రజావాణి



టీడీపీ ద్వారా ఎన్‌టీఆర్ తెలుగు జాతి కీర్తిని ఇనుమడింపజేశారు. ప్రజలు కోస పని చేస్తున్న పార్టీ తెలుగుదేశం. రాష్ట్రంలో టీడీపీ అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసింది. నేరపూరిత రాజకీయం టీడీపీ ఎప్పుడు చేయలేదు. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# పార్టీ కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టీడీపీ జాతీయ పార్టీ కార్యాలయ రిసెప్షన్ కమిటీ సభ్యులు హాజీ షేక్ హసన్ బాషా ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. అన్న నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీది ఘనమైన చరిత్ర. దేశ రాజకీయాల్లో తారాజువ్వలా దూసుకువచ్చి తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే విజయ బావుటాను ఎగురవేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. నేడు విధ్వంస పాలనతో రాష్ట్రం 30 ఏళ్ళ వెనక్కి వెళ్లింది.

తెలుగుజాతి ఔన్నత్యాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు చంద్రబాబుని తిరిగి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు

హాజీ షేక్ హసన్ బాషా మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో జెండా ఆవిష్కరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నారా చంద్రబాబునాయుడుకి, లోకేష్‌కి మైనార్టీలు ఎంతో రుణపడి ఉంటారన్నారు. మైనార్టీల కోసం ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని



కొనియాడారు. ఆకలితో అలమటిస్తున్న పేదలకు రూ.2కే బియ్యం అందించిన ఘనత ఎన్టీఆర్‌ది. పేదలకు పక్కాఇళ్లు కట్టించినా, రైతులకు రూ.50కే హార్స్ పవర్ విద్యుత్ అందించినా అది ఎన్టీఆర్ కే చెల్లుతుందన్నారు. జగన్ వచ్చిన తర్వాత మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేశారు. మళ్లీ 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ద్వారా మైనార్టీలకు మంచి జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బొద్దులూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు సత్యవాణి రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగం రాజశేఖర్ గారు, కాలేషా, మహ్మద్ ఆరిఫ్, వల్లూరి కిరణ్ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు జాతి పునరంకితం కావాల్సిన సమయం ఆసన్నమైంది - కొల్లు రవీంద్ర



నాడు ఢిల్లీ పాలకులనుండి తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి అన్న నందమూరి తారక రామారావు తెలుగుజాతిని ఏకం చేసి ఢిల్లీ పాలనకు చేమగీతం పాడారు. నేడు మరొక్క సారి జగన్ రాక్షస పాలన నుండి తెలుగువారిని రక్షించడానికి నారాచంద్రబాబు నాయకత్వములో తెలుగుజాతి పునరంకితం కావాల్సిన సమరం ఆసన్నమైందనీ మాజీమంత్రి కొల్లు రవీంద్ర పిలుపు నిచ్చారు.

తెలుగుదేశం పార్టీ స్థాపించి 41 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ తెలుగుజాతికి శుభోదయం, తెలుగు ప్రజలకు శుభదినం ఈ రోజు తెలుగు ప్రజల గుండెల్లో పందిలమైంది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని 41 సంవత్సరాల క్రితం ఇదేరోజు మార్చి 29వ తేది పార్టీని స్థాపించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీని తెలుగుజాతిని ఎవ్వరూ విడదీయలేరు, తెలుగు ప్రజలు ఉన్న చోట టీడీపీ ఉంటుంది, తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరకాలం ఉంటారు, తెలుగు ప్రజల గుండెల్లో పదిలమైంది తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా 22 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి 18 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నామొక్కవోని ధైర్యంతో ప్రజల పక్షాన తెలుగు వారికోసం, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పోరాడిన పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు.

దేశంలోనే కాదు ప్రపంచ స్థాయిలో కూడా ఒక చరిత్ర సృష్టించిన నాయకుడు అన్న నందమూరి తారకరామారావు అని, పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ, ఏ విలువల కోసం అయితే ఆనాడు పార్టీని స్థాపించారో అదే విలువలకోసం నేటికీ నిలబడి పోరాటం చేస్తున్నది కూడా ఒక తెలుగుదేశం పార్టీనే అని కొనియాడారు. రాష్ట్రంలో పాలనా సంస్కరణలు తీసుకు వచ్చిన పార్టీ, మహిళలకు ఆస్తిలో సగం వాటా, మాండలిక వ్యవస్థలను కూడా తీసుకు వచ్చి పరిపాలనలో గొప్ప మార్పులను తీసుకు వచ్చింది కూడా తెలుగుదేశం పార్టీనే అలాంటి ఘన చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ ఈనాడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇప్పటి అధికార పార్టీ ఎన్ని అరాచకాలు చేస్తున్నా కార్యకర్తలు ప్రాణాలొడ్డి తెలుగుదేశం పార్టీని నిలబెట్టుకున్న ఘనత కూడా కార్యకర్తలకే దక్కుతుందన్నారు. కానీ నేడు జగన్ ప్రభుత్వం విధ్వంసంతో ఫారంభమై, రివర్స్ టెండర్లతో పాలనని రివర్స్‌లో నడిపిస్తూ ఈనాడు ఒక్క ఇటుక కూడా పెట్టలేని పరిస్థితుల్లో ఉన్న జగన్ ప్రభుత్వాన్ని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏవిధంగానైతే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీని కాపాడుకుంటూ వచ్చారో మళ్లీ తిరిగి చంద్రబాబు నాయుడు, లోకేష్‌ల నాయకత్వంలో పార్టీని కొత్తపుంతలు తొక్కించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలించిన చంద్రబాబుకు ప్రజలు మరోసారి పట్టం కడతారని జోస్యంచెప్పారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయానికి అందరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలని కొల్లు రవీంద్ర కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మహిళా నాయకులు , డివిజన్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నందిగామ టౌన్ కాకాని నగర్‌లో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు టిడిపి 41 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా రైతుపేట పార్టీ కార్యాలయము నందు తెదేపా శ్రేణులతో కలిసి జండా ఆవిష్కరణలో పాల్గొని నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి నివాళులర్పించారు.

## కాంగ్రెస్ కంచు కోటల్ని బద్దలు కొట్టిన ధీశాలి ఎన్టీఆర్

కాంగ్రెస్ కంచు కోటల్ని బద్దలు కొట్టిన ధీశాలి నందమూరి తారక రామారావు అని టిడిపి నాయకులు తెలిపారు. బుధవారం పీలేరు నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగత ఎన్టీఆర్ చిత్రపఠానికిపూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ, ఆయనకు రాజకీయ వారసత్వం లేదు, దేశాన్ని ఏలిన చరిత్రా లేదు, రాజకీయ అనుభవం అస్సలు లేదు. అయినా రాజకీయ పార్టీని ప్రారంభించి, దానికి తెలుగుదేశంపార్టీ అని పేరు పెట్టి, పార్టీ ప్రారంభించిన తొమ్మిది నెలలకే ఢిల్లీ కంచు కోటను బద్దలు కొట్టిన యుగపురుషుడు నందమూరి తారకరామారావు అని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోరి తాను వస్తున్నానంటూ ప్రకటించిన ఎన్టీఆర్ కు ఊరూ, వాడా బ్రహ్మరథం పట్టి, హారతులిచ్చారు. నాయకుడు ఎక్కడి నుంచో కాదు, జనంలోంచే పుట్టుకు వస్తాడన్న వాస్తవాన్ని రుజువు చేశారు. తెలుగు వారు మద్రాసీయులు అనే రోజుల్లో నేను తెలుగు వాణ్ణి అంటూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ అతి తక్కువ కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 35లోక్ సభ స్థానాలు, 202అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకొని తెలుగోడి సత్తా చాటి, తెలుగుదేశం పార్టీ జెండాను ఢిల్లీ పురవీధుల్లో రెపరెప లాడించి, తెలుగు ప్రజల శాశ్వత చిరునామాగా నిలిచారు అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



దేశాన్ని పాలించడం తన జన్మహక్కుగా రాహుల్ గాంధీ భావిస్తున్నారు. అందుకే రాజ్యాంగం, పార్లమెంట్, న్యాయస్థానాలకు అతీతుడని అతని ఫీలింగ్. అనర్హత వేటు వేయడంతో బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది.
- అశ్విన్ వైష్ణవ్, కేంద్రమంత్రి

# మే 10 కర్ణాటక పోలింగ్, 13న ఫలితాలు

## బీజేపీకి పరీక్షా కాలం, కాంగ్రెస్‌లో ధీమా

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించింది. కర్ణాటక అసెంబ్లీకి మే 10న ఎన్నికలు జరగనుండగా, మే 13న ఫలితాలు వెల్లడిస్తామని భారత ఎన్నికల సంఘం బుధవారం తెలిపింది. మొత్తం 224 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. బుధవారం నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కానుంది. కాంగ్రెస్ పార్టీ మార్చి 25న 124 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వరుణ నుంచి, కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివకుమార్ కనకపుర నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇదే తనకు చివరి ఎన్నికలని, ఆ తర్వాత ఎన్నికల రాజకీయాలకు దూరంగా ఉంటానని సిద్ధరామయ్య ప్రకటించారు. తాను వరుణ నియోజకవర్గం కుమారుడినని, అందుకే అక్కడి నుంచి పోటీ చేస్తానని చెప్పారు. అయితే కోలార్ ప్రజలు తనపై ప్రేమ చూపి అక్కడి నుంచి కూడా పోటీకి దిగాలని కోరారని, అందుకే కోలార్ నుంచి కూడా టికెట్ ఇవ్వాలని పార్టీ హైకమాండ్‌ని కోరినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు మార్చి 20న ఆమ్ ఆద్మీ పార్టీ కూడా 80 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 224 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతామని పార్టీ ప్రకటించింది. కర్ణాటక శాసనసభ పదవీకాలం ఈ యేడాది మే 24తో ముగియనుంది. రాష్ట్రంలో గతంలో అసెంబ్లీ ఎన్నికలు2018 మేలో జరిగాయి. ఈ ఎన్నికల్లో బిజేపీకి గట్టి సవాల్ ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. పాలక




బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్, జనతాదళ్-సెక్యులర్ (జెడి-ఎస్) మధ్య రాజకీయ పోరు సాగుతున్న నేపథ్యంలో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై నేతృత్వంలో బీజేపీ ఎన్నికల బరిలోకి దిగుతోంది. 2018లో జరిగిన ఎన్నికల్లో హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. బీజేపీ 104 సీట్లతో అతి పెద్ద పార్టీగా అవతరించినా మెజారిటీకి దూరమైంది. కాంగ్రెస్, జేడీఎస్ వరుసగా 80, 37 స్థానాలతో ఎన్నికల అనంతర సంకీర్ణాన్ని ఏర్పాటు చేసి కుమారస్వామి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అయితే, 2019 జూలైలో పలువురు ఎమ్మెల్యేలు తమ పార్టీలకు రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో సంకీర్ణం కుప్పకూలింది. ఆ తర్వాత బీఎస్ యడ్యూరప్ప ముఖ్యమంత్రిగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆయన 2121 జూలైలో రాజీనామా చేశారు. అతని స్థానంలో బొమ్మై నియమితులయ్యారు. కర్ణాటక అసెంబ్లీలో ప్రస్తుతం అధికార బీజేపీకి 121 మంది ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్‌కు 70, దాని మిత్రపక్షమైన జేడీ(ఎస్)కి 30 సీట్లు ఉన్నాయి.

## రాష్ట్ర నిధులకు కేంద్రం అడ్డుపుల్ల : మమత మండిపాటు

రాష్ట్ర నిధులను అడ్డుకున్నందుకు కేంద్రంపై తాజా దాడులకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. పన్నులపై రాష్ట్రాలపై నియంత్రించి వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) పాలనకు మద్దతు ఇవ్వడంలో తన ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని ఆమె పొరపాటుగా అంగీకరించారు. గ్రామీణ బెంగాల్‌లో 12,000 కి.మీ రోడ్ల నిర్మాణం కోసం సింగూరు నుంచి చాలా గొప్పగా చెప్పుకునే పథశ్రీ ప్రాజెక్ట్‌ను జెండా ఊపి ప్రారంభించిన బెనర్జీ, జిఎస్‌టి బిల్లు రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుస్తుందని భావించినందునే తాను దానికి మద్దతిచ్చానని, అయితే వాస్తవానికి అది వ్యతిరేకమని చెప్పారు. జిఎస్‌టి చివరకు మనకు లాభదాయకంగా మారుతుందని అనుకున్నానని, కానీ ఇప్పుడు దానిని సమర్థించడం ద్వారా తప్పు చేశామని గ్రహించామని చెప్పారు. 'మా రాష్ట్రం నుంచి అన్ని పన్నులు వసూలు చేయడం ద్వారా కేంద్రం తన నిబంధనలను దుర్వినియోగం చేస్తోంది. కానీ మాకు కొంతమేర ఇవ్వ'దని బెనర్జీ సింగూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తన భూ ఉద్యమానికి కేంద్రంగా ఒకప్పుడు టాటా మోటార్స్ దానిని విడిచిపెట్టిన ప్రదేశాన్ని పరిశీలించారు.

## మమతకు హైకోర్టులో చుక్కెదురు



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ముంబై హైకోర్టులో దాఖలైన కేసులో ఆమెకు ఊరట లభించలేదు. 2022లో ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో జాతీయ గీతాన్ని అగౌరవపరిచారని, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన ఫిర్యాదులో ఆమెకు ఎలాంటి ఉపశమనం కల్పించేందుకు బాంబే హైకోర్టు బుధవారం నిరాకరించింది. విచారణ కోసం మేజిస్ట్రేట్ కోర్టుకు తిరిగి పంపుతూ, సమన్లు జారీ చేసే అంశంపై 2023 జనవరిలో సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ బెనర్జీ దాఖలు చేసిన దరఖాస్తును జస్టిస్ అమిత్ బోర్కర్‌తో కూడిన సింగిల్ బెంచ్ కొట్టివేసింది. బెనర్జీ తన దరఖాస్తులో సెషన్స్ కోర్టు, సమన్లు రద్దుచేసి విషయాన్ని తెలియజేయడానికి బదులు మొత్తం ఫిర్యాదును రద్దు చేయాలని పేర్కొంది.

## 500కి పైగా యాప్‌లు నిషేధం : అమిత్‌షా

'దేశంలో స్పూఫింగ్, మోసాలకు పాల్పడుతున్న 500 యాప్‌లను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గుర్తించిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ సిఫార్సులపై యాప్‌లు బ్లాక్ చేసినట్లు చెప్పారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని ఢిల్లీలోని ఎన్‌డీసీసీ భవన్‌లోని సైబర్ క్రైమ్ సెంటర్ పనిని సమీక్షించిన సందర్భంగా షా చెప్పారు. యూనిట్ టాప్ 50 సైబర్ దాడుల కార్యనిర్వహణపై విశ్లేషణాత్మక నివేదికను సిద్ధం చేసింది. రాష్ట్రాలతో డేటాను పంచుకుంది. ఆసక్తికరంగా, ఏఐఐఎంఎస్ సైబర్ దాడిని కూడా ఈ విభాగం దర్యాప్తు చేస్తోంది. విచారణ ప్రకారం,



కనీసం నాలుగు ఐపీ చిరునామాలు కనుగొన్నారు. గతంలో తెలియని ఇమెయిల్ చిరునామాలు, ఫోన్ నంబర్లు బహిర్గతమయ్యాయి. ఇవి చైనీస్ భూభాగాల్లోని సంస్థలు లేదా స్థానాలకు తిరిగి లింకై ఉన్నాయి. మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, దేశంలోని 99.99% పోలీస్ స్టేషన్‌లు సీసీటిఎన్‌ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ .సిస్టమ్స్)తో అనుసంధానించబడ్డాయి మరియు అవి ఇప్పుడు నేరుగా సిస్టమ్‌లో 100% ఎఫ్ఐఆర్ లను నమోదు చేస్తున్నాయి.

## ఆప్ పార్టీకి జాతీయ హోదా కల్పించాలి : ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్

అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ పార్టీకి జాతీయ హోదా కల్పించే అంశం పరిశీలనలో ఉందని జాతీయ ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. గుజరాత్ ఎన్నికల్లో దాదాపు 13 శాతం ఓట్లు సాధించిన ఆమ్‌ఆద్మీ పార్టీ 'జాతీయ పార్టీ' హోదాకు అర్హత సాధించింది. బుధవారం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత ఆయన తెలిపారు. ఆప్‌కి 'జాతీయ పార్టీ' హోదాఇవ్వాలనిపంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయవాది అత్యున్నత ఎన్నికల సంఘాన్ని ఇప్పటికే కోరారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల అరంగేట్రంలో 5స్థానాలు గెలుచుకుంది. బీజేపీకి 156 సీట్లు,కాంగ్రెస్‌కు 17సీట్లు వచ్చాయి.

## ఔరా అనిపించనున్న ఔషదాల ధరలు

కొత్త ఆర్థిక సంవత్సరం వచ్చే నెల ఒకటో తేదీనుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కొన్ని ఔషధాల రేట్లు పెరగనున్నాయి. నిత్యావసర ఔషధాల ధరలు 12 శాతం పెరుగుతాయని భావిస్తున్నారు. 1,000 కంటే ఎక్కువ అవసరమైన మందులు, 384 ఔషధాల ధరలను ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి పెరగనున్నాయి. టోకు ధరల సూచీ (డబ్ల్యుపిఐ)లో తీవ్ర పెరుగుదల కారణంగా 384 ఔషధాలు, 1,000 కంటే ఎక్కువ ఫార్ములేషన్ల ధరలు ప్రభుత్వం అవసరమైన ఔషధాలుగా వర్గీకరించింది.

## 18 ఫార్మా కంపెనీల లైసెన్సుల రద్దు

నకిలీ, నాసిరకం మందులు అందజేస్తున్నారనే ఆరోపణలపై 18 ఫార్మా కంపెనీల లైసెన్స్‌లు రద్దు చేయబడ్డాయి మరియు నాణ్యత లేని మందుల కారణంగా తయారీని నిలిపివేయాలని కొన్ని సంస్థలను ఆదేశించింది. ఈ నెలారంభంలో కేంద్రం 76 ఫార్మా కంపెనీలను తనిఖీ చేయగా వాటిలో 26 కంపెనీలకు షోకాజ్ నోటీసులు అందజేశారు. వీటిలో చాలా కంపెనీలు హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ నుంచి పనిచేస్తున్నాయి.

## మొహమ్మద్ ఫైజల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ

క్రిమినల్ కేసులో పదేళ్ల జైలుశిక్షతో జనవరిలో దిగువ సభకు అనర్హత వేటు పడిన ఎన్‌సీపీ నేత ముహమ్మద్ ఫైజల్ పీపీ సభ్యత్వాన్ని లోక్‌సభ సెక్రటేరియట్ బుధవారం పునరుద్ధరించింది. లక్షద్వీప్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫైజల్, సెషన్స్ కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా కేరళ హైకోర్టును ఆశ్రయించారు.అయున్ని దోషిగా కేరళ హైకోర్టు నిర్ధారించింయి శిక్ష ఖరారు చేయడంతో లోకసభ సభ్యత్వం నుంచి సస్పెండ్ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

నేను అమెరికా ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా ఎన్నికైతే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 24 గంటల్లో ఆపేస్తాం. జెలెన్‌స్కీతో శాంతి చర్చల ద్వారా ఈ వివాదం పరిష్కరిస్తా.

- ట్రంప్, అమెరికా మాజీ అధ్యక్షుడు



# యుఎస్ సెనెట్‌లో హెచ్-1బి, ఎల్-1 వీసా సవరణ బిల్లు



వాషింగ్టన్- హెచ్-1బి, ఎల్-1 వీసా సమగ్ర సవరణ బిల్లును సెనెట్‌లో ప్రవేశపెట్టారు. విదేశీ ఉద్యోగుల రిక్రూట్‌మెంట్‌లో మరింత పారదర్శకతను తీసుకురావడానికి ప్రభావవంతమైన చట్టసభ సభ్యులు సెనేట్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. హెచ్-1బి వీసా అనేది వలసేతర వీసా, ఇది యుఎస్ కంపెనీలు సైద్ధాంతిక లేదా సాంకేతిక నైపుణ్యం అవసరమయ్యే ప్రత్యేక వృత్తుల్లో విదేశీ ఉద్యోగులను నియమించుకోవడానికి అనుమతిస్తుంది. భారత్, చైనా వంటి దేశాల నుండి ప్రతి సంవత్సరం పదివేల మంది ఉద్యోగులను నియమించుకోవడానికి టెక్నాలజీ కంపెనీలు ఈ వీసాపై ఆధారపడి ఉంటాయి. ఎల్-1 అనేది దేశంలో పనిచేయాలనుకునే నిపుణులకు జారీచేసే ఇతర రకాల వర్క్ వీసా. హెచ్ -1బి వలె కాకుండా ఒక వ్యక్తి అమెరికన్ కంపెనీలో చేరాలనుకునే వ్యక్తికి. ఎల్-1 వీసా ఇప్పటికే మరో దేశంలోని కంపెనీలో ఉద్యోగం చేస్తున్న వారికి, కేవలం ఒక అమెరికన్ కార్యాలయానికి మారుతున్న వారికి జారీ చేస్తారు. ఇద్దరు సెనేటర్లు డిక్ డర్బిన్, చక్ గ్రాస్లీ సెనేట్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. సెనేటర్లర్లు టామీ టుబెర్‌విల్లే, బెర్నీ సాండర్స్, షెర్రోడ్ బ్రౌన్, రిచర్డ్ బ్లూమెంటల్ బలపరిచారు. హెచ్-1బి, ఎల్-1 వీసా సవరణల చట్టం ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలో మోసం, దుర్వినియోగాన్ని తగ్గిస్తుంది. అమెరికన్ కార్మికులు, వీసా హోల్డర్లకు రక్షణను అందిస్తుంది. విదేశీ ఉద్యోగుల నియామకంలో మరింత పారదర్శకత అవసరమని మంగళవారం మీడియా ప్రకటన తెలిపింది. ఎల్-1 హెచ్1బి కార్మికులను నియమించుకోవాలని చూస్తున్న యజమానులకు, ఆ ఉద్యోగాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ లేబర్ (డీఓఎల్) వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయడానికి హెచ్ 1 బి ఉద్యోగులను నియమించాలని కోరుకునే యజమానులకు కొత్త వేతనం, నియామకం, ధృవీకరణ అవసరాలు ఉంచాలని చట్టం ప్రతిపాదించింది. లేబర్ కండిషన్ అప్లికేషన్లపై రుసుము విధించే అధికారాన్ని డీఓఎల్‌కు ఇవ్వాలని, అదనంగా 200 ఉద్యోగులను నియమించుకోవడానికి అనుమతించాలని బిల్లులో ప్రతిపాదించారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ మరియు అమెజాన్ వంటి కంపెనీలలో ఇటీవలి వరుస తొలగింపుల కారణంగా యుఎస్‌లో భారతీయులతో సహా అధిక నైపుణ్యం కలిగిన వేలాది మంది విదేశీయులు ఉద్యోగాలు కోల్పోయారు. ది వాషింగ్టన్ పోస్ట్ ప్రకారం, గత ఏడాది నవంబర్ నుంచి దాదాపు 200,000 మంది ఐటీ ఉద్యోగులను తొలగించారు. వీరిలో 30 నుంచి 40 శాతం మంది భారతీయ ఐటీ నిపుణులేనని, వీరిలో గణనీయమైన సంఖ్యలో హెచ్-1బీ, ఎల్1 వీసాలపై ఉన్నారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

## స్కాట్లాండ్ కొత్త మొదటి మంత్రి హమ్జా యూసఫ్

స్కాట్లాండ్ కొత్త మొదటి మంత్రిగా హమ్జా యూసఫ్ ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను మంగళవారం స్కాట్లాండ్ పార్లమెంటు ధృవీకరించింది. ఆయన ఎస్ఎన్‌పీ నాయకుడు. ఆయన పార్టీ ఎంఎస్‌పీలు, స్కాటిష్ గ్రీన్స్ మద్దతు ఇచ్చారు. ఆయనకు వ్యతిరేకంగా ముగ్గురు పోటీచేశారు. మైనారిటీ వర్గం నుంచి ఎన్నికైన హమ్జా తొలివ్యక్తిగా నిలిచారు. 37 సంవత్సరాల వయస్సులో అతి పిన్న వయస్కుడైన మొదటి మంత్రి, ప్రధాన యూకే పార్టీకి నాయకత్వం వహించిన మొదటి ముస్లిం.

## రష్యా దూకుడుపై ప్రత్యేక ట్రిబ్యునల్:అమెరికా

వాషింగ్టన్ - ఉక్రెయిన్‌పై రష్యా ప్రదర్శిస్తున్న దూకుడుపై విచారణకు అంతర్జాతీయ ప్రత్యేక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదనకు అమెరికా మద్దతు పలికింది. ఇదే జరిగితే రెండో ప్రపంచ యుద్ధం తరువాత మొదటిసారిగా నేర విచారణ ఊపందుకునే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. యూరోపియన్ యూనియన్ కూడా ప్రత్యేక ట్రిబ్యునల్‌కు మద్దతు ఇచ్చింది. ఈ ట్రిబ్యునల్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై తాజా ఆరోపణలను తీసుకురాగలదు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ ఆరోపించిన యుద్ధ నేరాలపై పుతిన్‌కు అరెస్ట్ వారెంట్ తర్వాత తాజా చట్టపరమైన చర్య అవుతుంది. 2022 ఫిబ్రవరిలో రష్యా తన పొరుగుదేశంపై దాడి చేయడంపై 'దూకుడు నేరంపై ప్రత్యేక ట్రిబ్యునల్' ఏర్పాటు చేసేందుకు అమెరికా మిత్రదేశాలతో కలిసి పనిచేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. ముఖ్యంగా యూరప్‌లోని భాగస్వాముల నుంచి ఐరోపాలోని మరోదేశంలో ఆదర్శంగా ఉన్న అంతర్జాతీయ మద్దతును కలిగి ఉన్న అటువంటి కోర్టును తాము కోరుకుంటున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ విలేకరులతో అన్నారు. యునైటెడ్ స్టేట్స్ కోర్టుకు అంతర్జాతీయ సిబ్బంది, వనరులు ఉండాలని గ్లోబల్ క్రిమినల్ జస్టిస్ కోసం అమెరికా రాయబారి ఎట్ లార్జ్ బెత్ వాన్ షాక్, కోరుకుంటున్నట్లు చెప్పారు.

## మైగ్రెంట్ క్యాంపులో అగ్నిప్రమాదం:40 మంది ఆహుతి



సియుడాడ్ - మెక్సికోలోని సరిహద్దు నగరమైన సియుడాడ్ జుయారెజ్‌లో ప్రభుత్వం నిర్వహిస్తున్న వలసదారుల నిర్బంధ కేంద్రంలో సోమవారం రాత్రి మంటలు చెలరేగడంతో మధ్య, దక్షిణ అమెరికాకు చెందిన కనీసం 40 వలసదారులు మరణించారు. మెక్సికో నేషనల్ మైగ్రేషన్ ఇన్స్టిట్యూట్ ఈ కేంద్రాన్ని నడుపుతోంది. మంటలు చెలరేగిన సమయంలో ఈ శిబిరంలో 68 మంది ఉన్నారు. మంటల్లో మరణించిన 40 మందితో పాటు, మరో 28 మంది గాయపడి ఆసుపత్రి పాలయ్యారు వలసదారులు తమ డిటెన్షన్ సెల్‌లోని కడ్డీలకు వ్యతిరేకంగా దుప్పట్లు వేసి నిప్పంటించారని వార్తా సంస్థ ఏపి తెలిపింది. సీసీటీవీ ఫుటేజ్‌లో సెక్యూరిటీ గార్డులు వెళ్లిపోవడం, మంటలు వ్యాపించి, పొగలు గదిని నింపడంతో లోపలి వారిని బయటకు తెచ్చే అవకాశం లేకపోయింది. తమను బహిష్కరిస్తారనే భయంతో వలసదారులే నిప్పంటిచారని మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్ అభిప్రాయపడ్డారు.

# పాక్‌లో చీఫ్ జస్టిస్ అధికారాలకు కళ్లెం

ఇస్లామాబాద్ - ప్రధాన న్యాయమూర్తి విచక్షణాధికారాలను తగ్గించే బిల్లును మంగళవారం రాత్రి పాకిస్థాన్ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ దేశ అత్యున్నత అధికారాలను తగ్గించడానికి పార్లమెంటు చట్టాలను రూపొందించకపోతే 'చరిత్ర మమ్మల్ని క్షమించ'దని చెప్పారు. న్యాయ మంత్రి అజమ్ నజీర్ తరార్ 'సుప్రీం కోర్ట్ (ప్రాక్టీస్ అండ్ ప్రొసీజర్) యాక్ట్, 2023'ని సమర్పించారు. దీనికి ముందుగా సాయంత్రం క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశ అత్యున్నత న్యాయమూర్తి స్వయంప్రతిపత్తి అధికారాలను ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించిన నేపథ్యంలో తర్వాత ఈ పరిణామం జరిగింది. న్యాయ మంత్రిత్వ శాఖ రూపొందించిన బిల్లును కేబినెట్‌లో చర్చించామని, ఆమోదం పొందిన తర్వాత పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెడుతున్నట్లు తరర్ తెలిపారు. సుప్రీంకోర్టులో ఉన్న అప్పీల్ లేదా వ్యాజ్యాన్ని పాకిస్థాన్ ప్రధాన న్యాయమూర్తి, ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసిన ధర్మాసనం విచారించి, పరిష్కరించాలని బిల్లు నిర్ధారిస్తుంది. స్వయంప్రతిపత్తి అధికారాలకు సంబంధించి, ఆర్టికల్ 184 (3) ప్రకారం అసలు అధికార పరిధిని అమలు చేసే ఏ విషయమైనా ముందుగా ముగ్గురు సీనియర్ న్యాయమూర్తుల కమిటీ ముందు ఉంచాలని ముసాయిదా పేర్కొంది. ల్లును సమర్పించిన తర్వాత వివిధ సభ్యులు బిల్లును కమిటీకి పంపి దానిపై చర్చించి ఓటింగ్‌కు ముందు నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను న్యాయశాఖ మంత్రి వ్యతిరేకించకపోవడంతో, బిల్లును కమిటీకి పంపుతున్నట్లు స్పీకర్ ప్రకటించారు, అది త్వరలో నివేదికను అందజేస్తుంది. అనంతరం సభా కార్యక్రమాలను స్పీకర్ బుధవారానికి వాయిదా వేశారు.

సమర్పించిన బిల్లు ప్రధాన న్యాయమూర్తికి సుమోటోగా చర్య తీసుకునే విచక్షణ అధికారాలను తగ్గించడం. కేసుల విచారణ కోసం బెంచ్‌లను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

## అప్పుల ఊబిలో చిక్కుకున్న చైనా



బీజింగ్ - అడిగినా అడగకపోయినా పలు దేశాలకు అప్పుల ఆశలు చూపి రుణానుబంధాన్ని పెంచుకుంటున్న చైనా ఇప్పుడు తాను తీసుకున్న గోతిలో తానే పడుతోంది. కరోనావైరస్ వ్యాప్తి కారణంగా చైనా ప్రతిష్ట దెబ్బతింది. దాని బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ అప్పుల కుప్పతో తుప్పు పట్టింది. శ్రీలంకకు అప్పులిచ్చి, ఆ దేశాన్ని దివాలా తీయించిన చైనా నుంచి బయటపడేందుకు ఐఎంఎఫ్‌ను బెయిలౌట్‌ను కోరింది. అందుకు గ్యారంటీ కోసం చైనా ముందుకు రాలేదు. చివరకు భారత్ గ్యారంటర్‌గా ఉంటేనే ఐంఎఫ్ రుణం మంజూరుచేసింది. చైనా తన గ్లోబల్ ఇమేజ్‌ని మెరుగుపరచుకోవడానికి 77 దేశాలకు రుణ చెల్లింపును పాజ్ చేసింది. వాటిలో 40 ఆఫ్రికాలోనే ఉన్నాయి. 2019లో చైనా అత్యుత్తమ రుణ క్లెయిమ్‌లు 5 ట్రిలియన్ డాలర్లకు పైగా ఉన్నాయి. చైనా తన ఉచ్చులో చిక్కుకున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే చైనా నుంచి రుణాలు అందుకున్న అనేక దేశాలు తిరిగి చెల్లించే పరిస్థితుల్లో లేవు.. దీంతో ఆ అప్పులు రాబట్టుకునేందుకు చైనా అనేక ఆపసోపాలు పడుతోంది. వాటిని రాబట్టుకుంటేగానీ చైనా ఆర్థిక పరిస్థితి చక్కబడదు.